## సంతాపం

మన మిత్రులు సత్తెనపల్లి వాస్తవ్యులు శ్రీ పొలిశెట్టి శివరాం ప్రసాద్ గారు 28-8-2012 న పరమపదించిరి అని తెలియజేయుటకు చింతించుచున్నాము. వీరు శ్రీ షణ్ముఖము గారి వద్ద ఈ యోగములో కుంభకోణము నందు చేరి 13 సంవత్సరములు అయినది. వీరు మంచి కలుపుగోలు వ్యక్తిత్వము కలవారు. వీరు యోగములో చేరినప్పటి నుండి శ్రద్ధతో యోగ అనుష్ఠానమును చేసెడివారు. వీరు ఈ యోగములో చేరక ముందు అయ్యప్ప స్వామి భక్తులు. ఆ విధానమును అత్యంత భక్తి శ్రద్ధలతో అనుసరించి 18 సార్లు దీక్ష తీసుకొని ఆ విధానమునందు అందరునూ మెచ్చదగ్గ పద్ధతిలో అనుష్ఠానమును చేసిన వ్యక్తి. అదే విధముగ మనయోగములో కూడా మన పద్ధతి ప్రకారము తన అనుష్ఠానమును ప్రతి రోజు తెల్లవారు జామున 4 గంటలకే మొదలు పెట్టి తృప్తితో అనుష్ఠానమును పూర్తి చేసుకొనెడివారు. ఈ అనుష్ఠానము వలన తన ఇష్ట ఫలసిద్ధి పొంది తన తోటి వారినెందరినో ఈ యోగ ఫలములను పొందుటకు సత్తెనపల్లి చుట్టుప్రక్కల వారిని కుంభకోణము తీసుకెళ్ళి షణ్ముగము వారి వద్ద ఈ యోగ దీక్షను ఇప్పించిరి.

ప్రతి రోజు సాయంకాము వేళ సత్తెనపల్లి లోని సాధకులు 10 నుండి 15 మంది వరకు వీరి ఇంటి వద్ద కలిసి యోగ సాధన చేసుకొనెడివారు. సంవత్సరములో కనీసము రెండు సార్లయినను కుంభకోణములో జరుగు సాధనా సమావేశములకు హాజరయ్యెడి వారు. వీరు తన సంవత్సర ఆదాయములో కొంత భాగమును కుంభకోణము యోగా స్కూలు అభి వృద్ధికి ఇచ్చెడి పద్ధతిని ప్రవేశ పెట్టుకొనిరి.

వీరి జీవితములో రెండు మూడు కష్ట కాలముల నెదుర్కొని మాస్టరుగారి కృపకు పాత్రులయి ఉపశమనమును పొంది జీవితము చివరి వరకు యోగము మీద యోగ విధానముల మీద ప్రత్యేక అభిప్రాయములు ఉంచుకొని యోగ విస్తరణకు, తన యోగ వికాశమునకు తుది వరకు పాటుపడిన వ్యక్తి. అట్టి మంచి మిత్రుని దూరము చేసుకున్నందుకు చింతించుచున్నాము.

ఇట్లు మీ యోగ మిత్రుడు
జానపాటి. నారాయణమూర్తి



BRTR yoga bimonthly Magazine

11& 12/ 2012 నవంబర్- డిసెంబర్ - 2012

# మాస్టర్ సి.వి.వి.

బి.ఆర్.టి.ఆర్. యోగ సమాచారము

(యోగ మిత్రులకు మాత్రమే)

గౌరవ సంపాదకులు : శ్రీ పి.ఎస్.ఆర్. శర్మ,
ఎడిటోరియల్ గైడ్ : శ్రీ రాజశేఖరుని కృష్ణమూర్తి
ఎడిటర్ : జానపాటి నారాయణ మూర్తి

### విషయసూచిక

1. ఆహ్వానం 2
2. వారి మాటే మంత్రం 3
3. ప్రాసెస్ ప్రీ వ్యూ 4 - 10
4. ఫస్ట్ ఆరిజిన్ 11 - 14
5. సాధన లేని జ్ఞానం, జ్ఞానం లేని సాధన 15-16
6. సింబల్స్ ఎక్స్‌ప్లనేషన్ 17 - 22
7. ఆర్తి - భక్తి - జ్ఞానం - సాధన 22 -25
8. పరమశాంతి 26
9. యం.టి.ఎ. లెటర్స్ తెలుగులో 27 -30
10. దివ్య యోగం 31-33
11. మనయోగము- పారిభాషక పద వివరణ -స్పేస్ . . . 34-37
12. పరి ప్రశ్న - ఇండిపెండెన్స్ అంటే ఏమిటి? 38 -40
13. గ్రంథ పరిచయం 42
14. సభ్యులకు విజ్ఞప్తి 43
15. సంతాపం 44

భ్రుక్త రహిత తారక రాజ యోగ సమాచార ద్వైమాస పత్రిక

12-118, జానపాడు రోడ్డు, పిడుగురాళ్ల యోగా స్కూలు,
**పిడుగురాళ్ళ - 522 413**, గుంటూరు జిల్లా. ఆం.ప్ర.
ఫోన్: 08649-252367, సెల్: 09849522671

# మాస్టర్ M.B.S.గారి 106వ జయంతి

సందర్భముగా

## పిడుగురాళ్ళ యోగా స్కూల్ వారి ఆహ్వానం

స్వామి వివేకానంద అంశలో జన్మించి సత్పురుషునిగ, శాంత మూర్తిగ ఆదర్శ యోగిగా, సద్గురువుగా జీవించిన మహనీయుడు, మాస్టర్ M.B.S. గా, పిడుగురాళ్ళ పంతులుగారిగ, ప్రసిద్ధి చెందిన పిడుగురాళ్ళ యోగా స్కూల్ స్థాపకులు, శ్రీ మారెళ్ళ బసవ శేషగిరిరావు గారి 106వ జయంతి సందర్భముగ 2012 డిసెంబర్ 2, ఆదివారం నాడు పిడుగురాళ్ళ యోగా స్కూల్ నందు సాధక సమ్మేళనము ప్రతి సంవత్సరము మాదిరిగనే ఈ సంవత్సరము కూడా జరుగును. బహు కాలముగ సాంప్రదాయబద్ధముగ, ఆదర్శ ప్రాయముగ సాగుచున్న పిడుగురాళ్ళ యోగా స్కూలు సాధక మిత్ర మండలి మన యోగ సాధక మిత్రులందరిని ఈ సమావేశమునకు వచ్చి ప్రత్యేక కోర్సులలో పాల్గొని, శ్రీవారి కృపకు, పాత్రులయి, వారి ఆశీశ్శులను పొందగలందులకు సవినయముగ ఆహ్వానించుచున్నది.

| | |
|---|---|
| మాస్టర్ నమస్కారమ్ | ఇట్లు |
| సర్వేజనా సుఖినోభవన్తు | శ్రీమతి యం. విజయ భారతి |
| లోక కల్యాణమస్తు | పిడుగురాళ్ళ యోగా స్కూలు |
| విశ్వశాంతిరస్తు | |

ప్రతి సంవత్సరము మాదిరిగనే డిసెంబర్ కాల్ డిసెంబర్ 29,30,31 తేదీలలో పిడుగురాళ్ళ యోగా స్కూల్ లో జరుగునని తెలియ జేయుటకు సంతోషించుచున్నాము. యోగా జర్నల్ లోని ముఖ్య విషయములను పై రెండు కాన్ఫరెన్సులలో చర్చించుట జరుగును.





## వారి మాటే మంత్రం

మేము చిన్న పిల్లలం. పిడుగురాళ్ళ పిడుగురాళ్ళ పంతులుగారి రెండవకుమారుడు నాగ ఆంజనేయులు, రెండవ కుమార్తె నాగ లలిత, ఆ బజారులోని మా వయస్సు పిల్లలం చాలా మందిమి ఆశ్రమం లోనే రోజూ ఆడుకునేవాళ్ళం. యం.బి.యస్. గారు నాకు, లలితకు పలక మీద అక్షరములు దిద్దపెట్టేవారు. మిద్దెలో కూర్చొని దిద్దుకునేవాళ్ళం. మేము బలపం అడ్డంగా పెట్టి మందంగా వచ్చేటట్లుగా పలకమీద వ్రాసి మా నాన్న వాళ్ళు చూడకుండా తప్పించుకొని బయటకు వచ్చి ఆడుకునేవాళ్ళం. అప్పుడు పంతులుగారు ఇంటి ఆవరణ లోని పంచలో పడుకుని ఉండేవారు. మమ్మల్ని పిలచి వారి కాళ్ళు పిసికించుకునే వారు. జుట్టు లాగించుకునేవారు. ఆ తరువాత మాకు అర్ధ అణా ఇచ్చేవారు. వాటితో మేము గోలీ కాయలు కొనుక్కునేవాళ్ళం. వారు మాతో గోలీలు ఆడేవారు. చాలా బాగా గుర్తు.

అప్పట్లో మా పెదనాన్నగారి ఇంటికి హైదరాబాద్ నుండి వారి బావమరదిగారి అబ్బాయి వచ్చాడు. నేను మా పెదనాన్నగారి కుమారుడు కలిసి వాడి దగ్గిర హైదరాబాదులో ఉపయోగించే బూతు మాటలను కొన్నింటిని వ్రాసుకొని బట్టీ పట్టి, రోజూ అవకాశము వచ్చినప్పుడల్లా తోటి పిల్లలను తిట్టేవాళ్ళం. మేము ఏమి అంటున్నామో వాళ్ళకు అర్థమవట్లేదని, ఆనందించేవాళ్ళం.

ఒకరోజు ఆశ్రమంలో ఆడుకుంటూ పిల్లల మధ్య కొట్లాట అయింది. అప్పుడు నేను పెద్దగా అరుస్తూ ఇంటి ఆవరణలోని భావి వద్ద గల నీళ్ళ తొట్టి వద్ద నాకు వచ్చిన బూతు మాటలతో అందరినీ తిడుతున్నాను. అప్పుడు పంతులుగారు నాదగ్గిరకు వచ్చి "తప్పురా! అలాంటి బూతులు మనం మాట్లాడకూడదు" అని అన్నారు. ఆశ్చర్యం అప్పటినుండి ఇప్పటివరకు ఎప్పుడూ నా నోటి నుండి బూతులు రాలేదు.

వారి గురించి ఏమీ తెలియని చిన్న పిల్లలం అయినప్పటికీ వారి మాట నా మీద ఆ విధంగా పనిచేసింది. అంటే "వారి మాటే మంత్రం" లాగా పని చేసింది. వారినుండి వచ్చే ప్రతి మాటకు, దాని వెనుక ఉన్న సంకల్పానికి అంత బలం అన్నమాట.

జె. నారాయణమూర్తి

# ప్రాసెస్ ప్రీ వ్యూ

## " మాస్టర్స్ ఎడ్జస్ట్‌మెంట్"   అండ్   " మాస్టర్స్ రెగ్యులేషన్ "

గతసంచిక తరువాయి . . .

యం.టి.ఎ. లెటర్ నెంబర్ 8 లోని 6, 7, 8 పేరాలలో చెప్పబడిన విధముగ ప్రతి ఇండివిడ్యువల్ నుండి వచ్చు ప్రాణ శక్తి పరాయి దేశీయము కాక స్వ దేశీయమై ఉన్నది. ఇవి ఆ ఇండివిడ్యువల్ యొక్క స్వంత మూలము నుండి ప్రవహించును. ఈ ప్రాణ ధారలు సృష్టిని నడుపుచున్న వారి సహకారముతో ప్రసరించు చున్నవి. సొంత నిర్మాణ సూత్రములు పరదేశీయ సూత్రముల కంటే బాగుగా, యుక్తముగా, ఖచ్చితముగ పనిచేయును అని చెప్పియున్నారు.

మాస్టరుగారు ఇచ్చిన రెగ్యులేషన్స్ ఇండివిడ్యువల్ కు ఆధ్యాత్మిక పురోగతిని ప్రసాదించును. పాస్ట్, ప్రజంట్, ఫ్యూచర్ కర్మలను తొలగించి కర్మ బంధముల నుండి విముక్తుని చేయును. బాగానే ఉన్నది, మరి ఆ పాత (సంచిత) కర్మల తాలూకు బాధలను ఈ జన్మలోనే అనుభవించ వలయునా? అనే అనుమానం వస్తుంది. దీనిని వివరించుదాం. ప్రతి వాడు ఒక మెమొరాండమ్ తో అనగా ఒక రాశీ చక్రంతొ అనగా ఒక క్రమమైన ప్రణాళికతొ ఎప్పుడు ఏపని ఎట్లా చేయాలి, ఏ ఏ సందర్భములు జీవితంలో ఏర్పడును అనేవి అనేక విషయ వివరణతొ  భూమి మీదకు జన్మతో రావటం జరుగుతుంది. ప్రతి జీవి యొక్క జీవన ప్రణాళిక పరిపాలకులచే రచింపబడి, దానికి కార్యరూపము ఇచ్చుటకు అవసరమైన ప్రాణ శక్తిని ఆ పాలకుల ద్వారానే అందించ బడుతుంది. అది స్వదేశీయ ప్రాణ శక్తి కానీ, పరదేశీయ ప్రాణ శక్తి కానీ అది పాలకుల ద్వారానే అందించ బడుతుంది. శక్తి ఏదయినను  రచింపబడిన ప్రణాళికకే పుష్టి ని చేకూర్చును. అందువలన నీవు డైరెక్ట్ లైన్ లో ప్రాణ శక్తిని పొందినను నీ జాతక చక్ర ప్రణాళిక మారదు. నీలో నిబిడీకృతమైన కర్మ ఏంత బయటికి నెట్టినను, నీవు అదనముగ తీసుకొనవలసిన అనుభవములు ఏమీ వుండవు. జాతక చక్రము యధావిదిగ జరుగును. మనయోగము ద్వారా కర్మ తొలగుట వలన అనుభవములుండును కానీ బాధలు తగ్గును.





సూర్యుడు 27 ముఖ్య నక్షత్రముల వలెనే ఒక నక్షత్రము. నక్షత్రము అనగా విశ్వములో అతి పెద్ద ద్రవ్యరాశిగా ఉన్న ఆవరణ. ఆ ఆవరణను ఒక వ్యక్తిగ పెర్సానిఫై చేసి ఆ సమూహమును గుర్తించి దానిద్వారా కొన్ని విధి విధానములను జరుగునట్లుగ సృష్టి కర్త ఏర్పాటుచేసెను. అదే విధముగ మిగిలిన పరిపాలకుల విషయముకూడ. ఋషి వర్గము కూడా ఈవిధముగ  పెర్సానిఫై చేసినవియే. ఈ ఆవరణ ద్వారా ప్రయాణించే వెలుగు లేక ప్రాణ శక్తి ఇంతకుముందు తను ఇవ్వగల ఫలితములను ఇస్తూ మాస్టరుగారు ఏర్పరచిన నూతన విధానము ననుసరించి ఇవ్వవలసిన ఫలితములను కూడా ఇవ్వవలసి ఉన్నది.

ఋషి రెగ్యులేషన్స్ నుండి ఒక నామమును గమనిద్దాము.

**Marichi hiddens hinting equal leather yield conjunction cos mos floating of root-rays wonderful work throws.**

మరీచి: అది ఒక ఋషి ఆవరణ. అది దాని హిడెన్స్ (అతి సూక్ష్మ లెవెల్ లో దాగిఉన్న దట్టమైన లేక సాంద్రతగల) నుండి క్రమముగ ఘనీభవించినందున మహాపరనిర్వాణ నుండి దశల వారీగా స్థూలమువరకు ఏర్పడిన ఋషి ఆవరణ.

ఈక్వల్ లీదర్ : స్థూల, సూక్ష్మ, మానసిక, బుద్ధి లెవెల్స్ (ఈక్వల్) లోని రాశీచక్రమును ఏర్పరచు అతి సూక్ష్మ కిరణ కోణ భాగములు.

మరీచి ఋషి యొక్క హిడెన్స్ లెవెల్  యొక్క సూచనల ప్రకారము ఈక్వల్ లెవెల్స్ లోని అతి సూక్ష్మ కిరణ కోణ భాగములు దగ్గిరగా చేరుట వలన ఏర్పడిన మూల కిరణములు ఇచ్చు అద్భుత క్రియావిదానములను(మరీచి ఋషి ఇచ్చు అద్భుత క్రియావిధానములను)సాధకుని రాశీచక్రము (మెమోరాండమ్) నుండి బయటకు నెట్టివేయుటకు మరీచికి ఇవ్వబడిన పరిపాలనా సవరణ ఈ నామము ద్వారా వర్కౌట్ అగును. అనగా మరీచి మహర్షి ఆవరణ తననుండి ప్రవహించు ప్రసరణలకు కొన్ని అద్భుతమును పొందుపరచుకొనును. ఆ పొందుపరచబడిన అద్భుతములను సాధకుని రాశీచక్రమునుండి తొలగించుటకు అవసరమైన నిర్మాణసూత్రములను మరీచి ఆవరణకు మాస్టరు గారి  పై నామము ద్వారా ఇవ్వబడినది.

ఇదే విధముగ అన్ని ఋషీ రెగ్యులేషన్స్ జీవాత్మకు అవసరమైన పారమార్థిక ఉన్నతికి తోడ్పడును.

మాస్టరుగారు అదేవిధముగ 12 రాశులకు 12 నామములను ఇచ్చిరి. ఈ నామముల వలన ఎడ్జస్ట్‌మెంట్ జరుగును గాన వీటిని లగ్న ఎడ్జస్ట్‌మెంట్స్ అనిరి.

ఒక రాశి నామము ద్వారా ఏమి చెప్పబడినదో పరిశీలిద్దాం.

మేష రాశి రెగ్యులేషన్ యడ్జష్టమెంట్ ఇన్ మాస్టర్స్ రెగ్యులేషన్స్

"బీటర్ బిగినింగ్ రోలర్ బిడ్డింగ్ బోర్డర్స్ బిల్డప్ త్రోస్"

మేష రాశి కి ఇవ్వబడిన మాస్టరుగారి రెగ్యులేషన్స్ నాకు అనగా నా సిస్టమ్ లోని, ఇండివిడ్యువల్ యొక్క అంశకు మాస్టరుగారు నిర్దేశించిన ఎడ్జస్ట్‌మెంట్ ఇవ్వవలసినది.

రోలర్ : తన చుట్టూ తాను తిరగుతూ దొర్లునది ; తనచుట్టూ తను తిరుగుదానిని ఈథరిక్ అంటారు. అనగా కారణ శరీరము లోని ఇండివిడ్యువల్ అంశ.

నామార్థము : రోలర్ అయిన ఇండివిడ్యువల్ అంశ తన చుట్టూ తాను తిరుగుచూ తన మొదలు (బిగినంగ్) యొక్క ఆజ్ఞలతో తన చుట్టూ తాను ఏర్పరచుకొనిన, నిర్మించుకొనిన, సరిహద్దు(బోర్డర్స్) లను మేషరాశి లోని నూతన నిర్మాణ సూత్రములు ఇండివిడ్యువల్ ఆవరణ నుండి బయటకు నెట్టివేయుటకు ఇవ్వబడిన నామము. ఇండివిడ్యువల్ కు గల సరిహద్దులు తొలగిన కొలది అది తన అస్థిత్వ ఉన్నతిని పొందగలుగును. ఈ నామము వలన ఆ ఇండివిడ్యువల్ కు వర్కింగ్ అనుభవమునకు వచ్చిన ఎడ్జస్ట్‌మెంట్ జరిగినట్లే. లగ్నము అనగా ఇండివిడ్యువల్ రాశీ చక్రములో ఉన్న స్థితిని లేక స్థానమును లగ్నము అంటారు. ఈ రాశులకు ఇవ్వబడిన నామముల వలన లగ్నము ఉన్నతీకరింపబడును. అందువలన వీటిని లగ్న ఎడ్జస్ట్‌మెంట్స్ అన్నారు. ఈ ఎడ్జస్ట్‌మెంట్స్ స్థూల ఆవరణ నుండి మహా పర నిర్వాణ వరకు జరుగ వలసి ఉన్నది.

మెరిడియన్ ఎడ్జస్ట్‌మెంట్స్ : ప్రతి జీవియొక్క ప్రాణ ప్రయాణ మార్గము పరమాత్మ





అంతరాత్మ - ప్రవేశాత్మ జీవాత్మ ధృవతారాకేంద్రము సూర్యుని ఉత్తర ధృవము సూర్యుని దక్షిణ ధృవము చంద్రుని ఉత్తర ధృవము చంద్రుని దక్షిణధృవము (అక్కడిఆనుండి మిగిలిన గ్రహములకు వాటినుండి ) భూమిఉత్తర ధృవము మానవుని రాశీ చక్రము లోని మెరిడియన్ మానవుని రాశీచక్ర మెరిడియన్ నుండి 180వ డిగ్రీ అక్కడినుండి భూమి దక్షిణ ధృవము చేరుచు జీవి రూపనిర్మాణమును చేసుకొనును. ఇవి అన్నియును మెరిడియన్ స్థానములే. ఈ స్థానములన్నింటిలో క్రమముగ ఇండివిడ్యువల్ యొక్క అంశ ఎడ్జస్ట్ అవవలసి ఉన్నది. దీని నిమిత్తం 34 మెరిడియన్ ఎడ్జస్ట్‌మెంట్ నామములను మాస్టరుగారు ఇచ్చినారు. వీటివలన ఇండివిడ్యువల్ అంశ క్రమముగ అన్నిస్థానములలో ఎడ్జస్ట్ అగుచు క్రమాభివృద్ధి చెందును.

ఈవిధముగ మాస్టరుగారు ఎన్నో ఎడ్జస్ట్‌మెంట్స్‌ను, రెగ్యులేషన్స్‌ను ఇచ్చిరి. వీటి విలువను మనము గమనించి శ్రద్ధతో సాధన చేయవలయును.

మూన్ రెగ్యులేషన్స్ లో ఒక నామము లో ఇదేవిధముగ ఏమి చెప్పబడినదో చూద్దాం.

51. Solved truth some cerebrum pillars centigrade actions self admit seventh root previous pictures Sun longitude surrounding ether regulations reveal retortion expect evolutions of throws

జీవములోని సత్యపదార్థము పెద్దమెదడుకు ఆధారమైన మూలమునుండి దానిని వేరుపరచి, సెంటీగ్రేడ్ సెల్ఫ్ అయిన స్టబిలిటీ మహాపరనిర్వాణ లెవెల్ నుండి ఘనీభవించిన రూపస్థితులను గ్రహించి వాటిని లేకుండా చేయగలందులకు సూర్యుని రేఖాంశములవలన ఏర్పరచిన జీవపరిణామక్రమమును దానిచుట్టూ ఉండు ఈథరుకు మాస్టరుగారు ఏర్పరచిన సవరణలు వాటిని త్రిప్పికొట్టి ఆ జీవావరణనుండి బయటకు నెట్టివేయగలందులకు ఇవ్వబడిన సవరణ.

ఇండివిడ్యువల్ తన జీవకవర్‌తో స్థూల లెవెల్ నుండి క్రమముగ అన్ని లెవెల్స్‌లో తన అస్థిత్వమును స్థిరపరచుకొనుచు పరిసరములతో ఒదిగి పోవుచు తన చైతన్య తత్వమును పెంపొందించుకొనుచు మహాపరనిర్వాణవరకు ఎదిగి ఒదగ వలసిఉన్నది. ఇదియే పరిణామ క్రమ పురోగతి. అందులకు మాస్టరుగారు చాల రకముల ఎడ్జస్ట్‌మెంట్స్ ఇచ్చినారు. పాలకుల

పరిపాలనలో చేయబడిన మార్పులను మాస్టర్స్ రెగ్యులేషన్స్ ద్వారా పొంది వాటిని గ్రహించి వాటిలో తమవైన అన్ని స్థితులను గ్రహించి ఇముడ్చుకొనగలందులకు ఇచ్చినవియే మాస్టర్స్ ఎడ్జస్ట్‌మెంట్స్. ఇక్కడ ఎదుగుట ఒదుగుట అను రెండు పదముల గురించి తెలుసు కొనవలసి ఉన్నది.

మానవునకు ఫిజికల్ బాడి, ఈథరిక్ బాడి, యాస్ట్రల్ బాడి అనే మూడు శరీరములు కలవు. ఈథరిక్ బాడి అనేది స్థూలమునకు చైతన్యమును ఇచ్చేది. ఈ చైతన్యము (జ్ఞానము) పుట్టినప్పటినుండి క్రముగ పెరుగుచూ ఉండును. ఈ చైతన్యము తనచుట్టూ తాను తిరుగుచూ ఉండుటను ఈథరిక్ అంటారు. తన సొంత అస్థిత్వము నుండి చైతన్యమును గ్రహించును. ఈథరిక్ బాడిపైన దానిని ఆవహించి ఉన్నట్లుగ యాస్ట్రల్ బాడి ఆపైన మిగిలిన లెవెల్స్ ఉన్నవి. అన్ని లెవెల్స్ లైట్ లెవెల్సే. లైట్ (వెలుగు) ఘనీభవించుట వలననే ప్రతి జీవికి రూపస్థితులు ఏర్పడినవి. ప్రతి లెవెల్ లోని విశ్వపాలకులు జీవమునకు కావలసిన కాంతికిరణములను వాటిదాకా చేర్చి ఘనీభవింపచేయుటవలన రూపములు ఏర్పడుచున్నవి. విశ్వము కాంతిమయసామూహికత్వ మూస. ఇండివిడ్యువల్ అస్థిత్వముల కలయిక వలన కాంతి ఏర్పడును. అనగా ఒక కాంతి కిరణములో అనేక అస్థిత్వములు ఉండును. తనదాకా వచ్చిన కాంతికిరణములనుండి తనవైన అస్థిత్వములను తనలో ఇముడ్చుకొని తన చైతన్య తత్వమును పెంపొందించుకొనుటయే జ్ఞాన వృద్ధి. అనగా ఈదరిక్ బాడి తనచుట్టూ తాను తిరుగుచు తన తనమును గ్రహించుచు సామర్ధ్యమును పెంపొందించుకొనును. ఈ ప్రక్రియ మాస్టర్స్ ఎడ్జస్ట్‌మెంట్ వల్ల జరుగును.

ఒక ఇండివిడ్యువల్ "జీవ" ఆవరణ చేసిన థాట్ వైబ్రేషన్ యొక్క ఘనపరిమాణము172,00,000 మైళ్ళ పొడవు, 150,00,000 మైళ్ళ వెడల్పు ఉండును. ఆ ఇండివిడ్యువల్ ఒక బ్రీదింగ్ ద్వారా 15007 లక్షల ఫ్లాష్‌ల వైబ్రేషన్స్‌ను గ్రహించగలదు. ఒక మాస్టర్స్ ఎడ్జస్ట్‌మెంట్ జరిగిన ఒక థాట్ వైబ్రేషన్ ఆవరణలో 15007 లక్షల ఫ్లాష్‌ల వైబ్రేషన్స్‌నుగ్రహించి తనకు అవసరమైన వాటిని ఇముడ్చుకొని మిగిలిన వాటిని తన ఆవరణ బయటకు 'త్రో' చేయును.





ఆదే విధముగ మాస్టర్స్ రెగ్యులేషన్స్‌ను పరిపాలకులు అమలు జరుపుట వలన కూడా అస్థిత్వము ఎదిగి ఒదుగుట జరుగును. ఇది ఎట్లనిన అస్థిత్వము ఎదగవలసిన మార్గమును ఒక ట్యూబ్‌గా భావించిన థర్మామీటరులోని పాదరసము క్రమముగ పైకెగసినట్లుగ, ఆ ట్యూబ్ లో మన అస్థిత్వము క్రమముగ పైకెగయుచు అక్కడ స్థిరపడుచూ క్రమాభివృద్ధిని పొందును. మన అస్థిత్వము ఎదగవలసిన మార్గము సుషుమ్న నాడియే. ఇట్లు ఎదుగుట ఒదుగుటను మాస్టర్స్ ఎడ్జస్ట్‌మెంట్ అంటాము. దీనినే కుండలిని లోని స్టబిలిటీ రైజింగ్ గా గుర్తించాలి. కుండలినీ అనగా మన మహాపరనిర్వాణ ఆవరణ పై వరకు క్రమ ఘనీభవ స్థూల స్థితి. సుషుమ్న అనగా కుండలిని నుండి మహాపరనిర్వాణ పైవరకు గల సూక్ష్మావరణ మార్గము. సాధారణముగ కుండలిని రైజింగ్ అగుట పాటలు,భజనలు, మొదలగు భక్తి పారవశ్య సమయముల యందు, కోప తాపములయందు, మాదక ద్రవ్య వినియోగములయందు జరుగును. కానీ ఆది ఎదిగి ఒదుగుట క్రిందికిరాదు, పెరిగి తరుగుట మాత్రమే యగును. పారవశ్యమున పెరిగి సాధారణ స్థితికి రాగానే మరల యధాస్థితికి చేరుట జరుగును. "

మాస్టర్ . . . నమస్కారమ్
మాస్టర్స్ ఎడ్జస్ట్‌మెంట్ "

అను నామమును ఫిజికల్ మాస్టరుగారి అనుమతితో కొంత కాలము ప్రాక్టీస్ చేయవలయును. దానివలన పైన చెప్పిన ఫలితము వచ్చును.

మనము ప్రతినామము చేయునప్పుడు ముందుగ
" మాస్టర్ . . . నమస్కారమ్
మాస్టర్స్ ఎడ్జస్ట్‌మెంట్ "

అని అనుట జరుగును. దీనివలన ఆ తరువాత చెప్పబోవు నామము లో ఇవ్వబడిన విషయము ప్రాక్టీస్ కాలములో ప్రాసెస్ అయి ఆ ప్రాసెస్ వలన పొందిన డెవలప్‌మెంట్ ఎడ్జస్ట్ అవగలందులకు మనము "మాస్టర్స్ ఎడ్జస్ట్‌మెంట్ " అని చెప్పుకొనుట జరుగుచున్నది.

**మాస్టర్స్ ఓన్ ఎడ్జస్ట్‌మెంట్ :**

" మాస్టర్ . . . నమస్కారమ్

మాస్టర్స్ ఓన్ ఎడ్జస్ట్‌మెంట్ "

పైనామమును 12000 సార్లు ప్రాసెస్ చేయవలయును. దీనివలన ఒక నిముషములో 1000 ఎడ్జస్ట్‌మెంట్స్ చేసిన ఫలితమును పొందగలము.

12000 ఎడ్జస్ట్‌మెంట్స్ ఏవిధముగ చేయవలయునో ఫిజికల్ మాస్టరుగారిని అడిగి తెలుసుకొన వచ్చును.

లగ్న ఎడ్జస్ట్‌మెంట్ : లగ్న అనేపదము ఒక ఆత్మ భూమిమీద ఉన్న జీవముతో మెట్టమెదటి సారిగ రాశీచక్రముతో అనుసంధానమైన స్థానము లేక రాశీచక్రము లోని రాశి, లేక డిగ్రీ. ఈ స్థానమునుండి అది క్రమముగ రాశీచక్రము అనే మెమొరాండమ్ తో ఆరోహణ చేయును. ఈ ఆరోహణ క్రమముగ ప్రతి రాశి గుండా జరుగుచూ తన ఎడ్జస్ట్‌మెంట్ ను కొనసాగించును. ప్రతి రాశి అనగా ఆ రాశిలోని వెలుగులతో కూడిన ద్రవ్యరాశి ఆ జీవాత్మకు అవసరమైన పారమార్థిక ఉన్నతికి తోడ్పడును. అందులకు 12 రాశులకు 12 నామములను మాస్టరుగారు ఇచ్చిరి. ఈ నామముల వలన ఎడ్జస్ట్‌మెంట్ జరుగును గాన వీటిని లగ్న ఎడ్జస్ట్‌మెంట్స్ అనిరి.

మెరిడియన్ ఎడ్జస్ట్‌మెంట్స్ :

ప్రతి జీవియొక్క ప్రాణ ప్రయాణ మార్గము పరమాత్మ అంతరాత్మ - ప్రవేశాత్మ జీవాత్మ ధృవతారాకేంద్రము సూర్యుని ఉత్తర ధృవము సూర్యుని దక్షిణ ధృవము చంద్రుని ఉత్తర ధృవము చంద్రుని దక్షిణధృవము (అక్కడిఆనుండి మిగిలిన గ్రహములకు వాటినుండి) భూమిఉత్తర ధృవము మానవుని రాశీ చక్రము లోని మెరిడియన్ మానవుని రాశీచక్ర మెరిడియన్ నుండి 180వ డిగ్రీ అక్కడినుండి భూమి దక్షిణ ధృవము చేరుచు జీవి రూపనిర్మాణమును చేసుకొనును. ఇవి అన్నియును మెరిడియన్ స్థానములే. ఈ స్థానము లన్నింటిలో క్రమముగ ఇండివిడ్యువల్ యొక్క అంశ ఎడ్జస్ట్ అవవలసి ఉన్నది. దీని నిమిత్తం 34 మెరిడియన్ ఎడ్జస్ట్‌మెంట్ నామములను మాస్టరుగారు ఇచ్చినారు. వీటివలన ఇండివిడ్యువల్ అంశ క్రమముగ అన్నిస్థానములలో ఎడ్జస్ట్ అగుచు క్రమాభివృద్ధి చెందును.

ఈవిధముగ మాస్టరుగారు ఎన్నో ఎడ్జస్ట్‌మెంట్స్‌ను, రెగ్యులేషన్స్‌ను ఇచ్చిరి. వీటి విలువను మనము గమనించి శ్రద్ధతో సాధన చేయవలయును.

మిగతా ..... తరువాయి సంచికలో





## FIRST ORIGIN under Master's view

.... గతసంచిక తరువాయి

జగత్తు మిధ్య అయిన జగదంతర్గతమైన వేదాంతం కూడా మిధ్యయే కదా! దాని వల్ల సత్యమైన బ్రహ్మజ్ఞానం ఎలా కలుగుతుంది?

ఒక వైపు బ్రహ్మమొక్కటియే సత్యం అంటూనే వివిధ నామ రూపాల్లో ఉన్న నామ రూప జగధారాధనలు ఉపనిషత్తులు బొధిస్తున్న వాటి మధ్య సమన్వయం సంపాదించటం కోసం ఈ మిధ్యా వాదాన్ని శ్రీ శంకర భగవత్పాదులు ప్రవేశ పెట్టిరి. అద్వైత సిద్ధాంతం ప్రకారం 1.జీవుడు, 2. పరమేశ్వరుడు, 3. శుద్ధ చైతన్యం, 4.జీవ పరమాత్మల భేదం, 5.అవిద్య (మాయ) 6.మాయా చైతన్యాల సంబంధం ఈ ఆరు అనాదులు.

మానవుడు అజ్ఞానంచేత శరీరమే తానని, ఇంద్రియాలే తానని అనుకుంటూ ఉంటాడు. అందు చేత ఇవి వాని మిధ్యాత్మాభిమానం మీద ఆధారపడి పనిచేస్తున్నవని గ్రహించలేడు. ఆత్మ యొక్క యదార్థ స్వరూపం తెలియనంత వరకు లోక వ్యవహారం ఏ అడ్డంకూ లేకుండా కొనసాగుతుంది. ఆత్మ సాక్షాత్కారం కలిగేవరకు అనగా నేనే పరబ్రహ్మను అనే జ్ఞానం కలిగే వరకు జగత్తులోని ప్రతి వస్తువు సత్యమే అని అద్వైత సిద్ధాంతం.

సత్యము అనగా మార్పు లేని సత్యమని, అసత్యమనగా ఎన్నడూ ఉండటానికి అవకాశం లేనిది. (కుందేటి కొమ్ము వంటివి అసత్యాలు) ఈ జగత్తు బ్రహ్మము వలె సత్యముకాదు, కుందేటి కొమ్ము లాంటి అసత్యము కాదు. ఇది సకల వ్యవహారముకు సంబంధించినంతవరకు ఇది సత్యము.

రెండు రకముల పరబ్రహ్మములు ఉన్నాయా?

బ్రహ్మసూత్రములు ఉన్నాయని చెబుతున్నది.

అవి పరబ్రహ్మ అని, అపరబ్రహ్మ అనీ రెండు రకములుగా ఉన్నది.

"ఓం కారము పరబ్రహ్మ రూపము, అపర బ్రహ్మ రూపము కూడా"

అవిద్య చేత చేయబడిన నామ రూపాది విశేషాదులను నిషేధిస్తూ ఎక్కడైతే అస్థూలాది శబ్దములచేతబ్రహ్మ ఉపదేశింపబడుతుందో అది పరం (పరబ్రహ్మ), ఏదో ఒక నామరూపాదివిశేషంతో కూడి మనోమయమైనది, ప్రాణ శరీరంగా గలది, కాంతి రూపమైనది ఎక్కడ ఉపదేశింపబడుతుందో అది అపరం (పరము కానిది). బ్రహ్మకు నామ రూపాది ఉపాధులచేత ఏర్పడిన అనేక రూపాలున్నాయి. కానీ స్వతహాగా అయితే లేవు. ఈ విధంగా సగుణ బ్రహ్మకు కూడా అత్యున్నత స్థానమే కలింపంపబడినది. ఏరూపమైనా పరబ్రహ్మ స్వరూపమే, ఏ రూపాన్ని ద్వేషించకుండా తమకిష్టమైన రూపాన్ని లేక రూపాలను ఆరాధిస్తే లాభం పొందుతారు అనేది అద్వైత సాంప్రదాయం.

బ్రహ్మం : అది సత్ రూపం. అది నిర్గుణం.అది జ్ఞాన రూపం. అది ఆనంద రూపం. (సచ్చిదానంద స్వరూపం)

సగుణ బ్రహ్మ : అనిర్వచనీయ మాయ అనే శక్తి తో కూడిన అనగా తన శక్తియే అయున మాయగా పనిచేసినప్పుడు ఆ బ్రహ్మయే సగుణ బ్రహ్మ అని చెప్పబడుతుంది. ఆ స్వరూపానికి బ్రహ్మ, విష్ణు, మహేశ్వర మెదలగు నామధేయములను పెట్టుకొనవచ్చును. **మాయా సహిత బ్రహ్మమే జగత్ సృష్టికి కారణము.**

అద్వైత సిద్ధాంతము ఈ జగత్తు లేదనుట లేదు. గారడీవాడు లేనిది ఉన్నట్లుచూపినయట్లు, మాయతో ఉన్నది. ఇతర సిద్ధాంతముల ప్రకారము జగత్తు ఎంత సత్యమో అద్వైత సిద్ధాంతము ప్రకారము కూడా జగత్తు అంతే సత్యము.

శ్రీ శంకరభగవత్పాదులు ఒక హెచ్చరిక చేసారు. సాధన చతుష్టయ సంపత్తి ఉన్నదనుకున్నవాడే ఈ శాస్త్రఅధ్యయనం చేయాలి. అత్యల్పమైన ఈ ఆయుర్దాయకీలములో చాలా సమయం లౌకిక కార్యాలలో వెచ్చించుట జరుగుతుంది. సమయము సరిపోదు. నిరంతర ఆత్మానుసంధానము చేసుకుంటూ శాస్త్ర అధ్యమనం చేస్తే తరువాతి జన్మలో దాని ఫలితం ఉంటుంది.

కార్ల్.హెచ్.పాట్టర్ అనే విద్వాంశుడు అద్వైత సిద్ధాంత సారాంశమును ఈ





క్రింది విధముగ విశ్లేషించి ప్రతిపాదించారు.

**1.** తత్వ శాస్త్రం సంసార బంధనాలనుండి విముక్తి అభించే మార్గం చూపించాలి.

**2.** బంధం కేవలం అవిద్య వలన ఏర్పడినది. వాస్తవంగా ఆత్మకు బంధమూ లేదు, దేహాంతర లోకాంతర గమన, ఆగమనాదులూ లేవు. ఇది ఎల్లప్పుడూ ముక్తమే.

**3.** అవిద్య తొలగించబడేవరకు బంధము కొనసాగుతునే ఉంటుంది.

**4.** బంధం అజ్ఞానం వల్ల మాత్రమే. జ్ఞానం సంపాదించుకుంటే అజ్ఞానం తొలగి ముక్తి లభిస్తుంది.

**5.** భేద బుద్ధి ద్వారా (నేను, నివ్వు అనే తారతమ్యం వల్ల) అజ్ఞానం పని చేస్తుంది.

**6.** భేదం కాల్పనికమైనదే అని గ్రహించటమే జ్ఞానం.

**7.** చూచేది, చూడబడేది అనే భేదం శూన్యమైనజ్ఞానమే మోక్షం.

**8.** ఆ పరిశుద్ధమైన చైతన్య ఆత్మ లేకుండా దేనిని తెలుసుకునే అవకాశం లేదు.

**9.** ఇది సత్యం కాదు, ఇది సత్యం కాదు అని తెలుసుకుంటూ పోతే మిగిలేదే సత్యం.

**10.** సత్యమైన ఆత్మ శుద్ధ చైతన్యం.

**11.** మనకు శుద్ధచైతన్యం యొక్క అనుభవం సుషుప్తిలో కలుగుతుంది. దానినుండి మేల్కొన్న తరువాత మనం ప్రసన్నులుగ ఉంటాము. దీనిని బట్టి శుద్ధ చైతన్యం ఆనంద స్వరూపం అని నిర్ణయించవచ్చు.

**12.** భేదాలన్నీ అజ్ఞాన కల్పితాలే గాన మోక్షానికి మార్గం ఇదే అని నిశ్చితంగా ఏ మార్గాన్ని చూపించినా దానిలో భేద బుద్ధికి ప్రవేశం ఉంటుంది. చివరకు అది కూడా అసత్యమే అవుతుంది.

**13.** ఈశ్వర స్తిరత్వాన్ని అంగీకరించే ఆస్తిక దృష్టి కంటే నాస్తికత్వం, భౌతిక వాదం చెడ్డవి. ఆస్తికత్వంలో కూడా ఏకేశ్వరవాదం కంటే అనేకేశ్వర వాదం తక్కువది. చివరికి అన్నిరకాల అస్థిత్వాలకంటే అద్వైతం మంచిది.

జీవాత్మ : ఇంతవరకు ఉపనిషదనుసారం జగత్తు యొక్క స్థానం ఏమిటి? సగుణ బ్రహ్మ స్వరూపం ఏమిటి? అనే విషయాలు తెలుసుకున్నాం. జీవాత్మ గురించి ఉపనిషత్తులు ఏమి చెబుతున్నాయో తెలుసుకోవాలి. ఉపనిషత్తుల ప్రకారం జీవాత్మ కూడా పరబ్రహ్మము వలె సత్యమైనది, శాశ్వతమైనది అని తెలుస్తున్నది. అయితే జీవాత్మ కూడా బ్రహ్మము చేత సృష్టింపబడినదని ఎక్కడా చెప్పలేదు. బ్రహ్మమును వర్ణించడానికి ఏ పదాలు ఉపయోగించ బడినవో ఇంచు మించు అవే పదాలు ఉపయోగాస్తూ జీవాత్మ వర్ణనం చేయబడినది. జీవాత్మకు జన్మ కానీ, మరణము కానీ లేవు. ఇది దేనినుండి పుట్ట లేదు. ఇది జన్మ రహితం, శాశ్వతం, నిత్యం, అతి ప్రాచీనం. దేహం చంపబడుతున్నా కానీ అది చంపబడదు. దీనిని బట్టి చూస్తే జీవాత్మ కూడా పరమార్ధ సత్యమే (Absolute truth) . మరి రెండు పరమార్ధ సత్యాలు ఎలా ఉంటాయి? ఉండటానికి వీలు లేదు. జీవాత్మ ద్వారా నిర్గుణ శుద్ధ పరబ్రహ్మ సంసారములో చిక్కుకున్నట్లు అగును కదా! సంసారములో చిక్కుకున్నది జీవాత్మా లేక జీవాత్మ ద్వారా పరమాత్మా? జీవాత్మ పరమాత్మ ఒక్కటే అయితే సంసార బంధం ఎవరికి? దీనికి సమాధానంగా అద్వైత సిద్ధాంతం ఏమి చెబుతుందంటే “నిర్వచించటానికి శక్యం కాని మాయా శక్తి చేతనే శుద్ధ చైతన్యం జీవాత్మ వలె కనబడుతుంది” అని బ్రహ్మము అనిర్వచనీయం, మాయా, మాయా శక్తి అనిర్వచనీయం, అని అద్వైతం అర్ధం కాకుండా చెబుతుంది.

పరబ్రహ్మ సత్యమై సర్వ వ్యాపి. జగత్తు కూడా సత్యమే. జగత్తులోని జీవాత్మలు కూడా సత్యమే. జగత్తు ఎంత ప్రదేశాన్ని ఆక్రమించి ఉంటుందో అంత ప్రాంతములో పరబ్రహ్మ ఉండటానికి వీలు లేదు. పెద్ద నీళ్ళ తొట్టి నిండా నీళ్ళు ఉన్నాయి. ఆ తొట్టి లో కొన్ని రాళ్ళు వేశాం. ఇప్పుడు నీళ్ళు రాళ్ళు ఉన్న ప్రదేశం తప్ప మిగిలిన ప్రదేశానికి సర్దుకుంటుంది. అందువల్లనే జ్ఞాని దృష్టిలో జగత్తు లేదు అని చెప్పుట జరిగినది.

మిగతా . . . . . రాబోవు సంచికలో





## సాధన లేని జ్ఞానం, జ్ఞానం లేని సాధన

ఒక గురుకుల వాసము ఎంతో కాలమునుండి సాంప్రదాయ బద్ధముగ గురు పరంపరతో ఆశ్రమ పద్ధతులను అనుసరించుచూ దండకారణ్యమున నడుచుచున్నది. అక్కడి గురువుగారు తన వద్ద నున్న శిష్యులందరికి విద్యను బోధించుచు, అనుష్ఠానమును ఆచరింపచేయుచూ ఆశ్రమమును నడుపుచుండెను. శిష్యులలో దేవదత్తుడు అనే అతను చాల శ్రద్ధగా అన్ని విషయములను గురువు వద్ద కూలంకషముగ నేర్చుకొనుచున్నాడు. అతనికి జ్ఞానమును తొందరగా పొందవలయును అనే తాపత్రయము కలిగి, గురువు వద్దకు వెళ్ళి, నాకు అన్ని విషయములను త్వర త్వరగా గ్రహించవలయునని కోరికగ నున్నది, అనుష్ఠానము వలన కాలము వృధాయగుచున్నది తమరు నామీద దయయుంచి నాకు ప్రత్యేకముగ అనుష్ఠాన కాలములో కూడా విద్యను నేర్పవలసినది అని వేడుకున్నాడు. అందులకు గురువుగారు అది పద్ధతి కాదు, ఈ ఆశ్రమ పద్ధతుల ప్రకారము మాత్రమే ఇక్కడ బోధన చేయుట జరుగుతుంది అని గురువుగారు దేవ దత్తునకు తెలియ చెప్పినాడు.

గురువుగారి మాటలు నచ్చని దేవదత్తుడు ఇక్కడ ఆశ్రమ విధుల ప్రకారము చేయించు అనుష్ఠానముల వలన కాలము నష్టపోవుచున్నానని, ఆశ్రమములో ఉండదలచక, ఆశ్రమమును వదలి, కాశీ పట్నం చేరి అక్కడ ఉన్న విద్వాంశులను ఆశ్రయించి వారికడ అన్ని శాస్త్రములను, వేద వేదాంగములను అభ్యసించి ప్రావీణ్యతను పొంది, తను గ్రహించిన జ్ఞానముతో దేశములోని పండిత స్థానములను సందర్శించి, అందరిని వాగ్వాదమున జయించుచు దేశము మొత్తము తిరుగుచుండెను. ఈ విధముగ కొంత కాలము గడచిన తరువాత, దేవదత్తునకు ఒక ఆలోచన వచ్చినది. తనకు గల పాండిత్యముతో తన మొదటి గురువును కూడా జయించవలయుననెడి కోర్కె కలిగినది. ఆ ఆలోచన రాగానే అతనికి ఎప్పుడెప్పుడు వెళ్ళి తన సహ విద్యార్ధులముందు గురువుగారిని తన పాండిత్యముతో ఓడించటం గురించి ఆలోచనలు తీవ్రమయినవి.

వెంటనే తన పాత గురుకులమునకు వెళ్ళి గురువును కలిసి తను ఆశ్రమమును వదలి నప్పటినుండి తను ఏవిధముగ జ్ఞానమును పొందినది గురువుగారికి వివరించుచూ తను పొందిన జ్ఞానముతో దేవదత్తుడు గురువును వాదనలోనికి దింప ప్రయత్నము

చేయుచుండెను. అది గమనించిన గురువుగారు దేవదతునితో 'నీవు ముందు స్నానము చేసి రా తీరికగా కూర్చొని మాట్లాడుకుందా' అని చెప్పి తన వద్ద వున్న శిష్యలలో ఒకరిని పిలచి అతని పెరట్లోని భావిని చూపించమని చెప్పెను. అతను భావిని చూపించి నాడు. దేవదత్తుడు భావి వద్దకు వెళ్ళి చూడగా అక్కడ భావిలోని నీరు తోడుకొనుటకు చేద లేదు. ఆ విషయమును చూచి దేవ దత్తుడు చేదు కొనుటకు ఏమీ లేకుండా స్నానమెలా చేయాలి, అని తన తొ వచ్చిన విద్యార్ధిని అడిగాడు. అతను ఏమో నని సమాధానము చెప్పాడు. నన్ను గురువుగారు అపహాస్య పరచుటకే ఈ విధమయిన ఏర్పాటు చేసారు అని తలచి చేద లేని భావిని చూపించుట మీకు తగునా అని గురువుగారిని ప్రశ్నించాడు. అప్పుడు గురువుగారు తన వద్దనున్న ఇంకొక శిష్యుని పిలచి ఈయునతో స్నానమాచరింపజేసి తీసుకురావలనినదని, అతనికి సహకరించ వలసినదని అని చెప్పి పంపాడు. ఆ శిష్యుడు భావి వద్దకు వెళ్ళి "ఇమం మే గంగే" అను మంత్రమును జపించి గంగాదేవికి భక్తి తో నమస్కరించాడు. అప్పుడు భావి నుండి జలము ఉప్పొంగి దేవదత్తుని శిరమున ధారగా ప్రవహించినది. అంతట స్నానమాడిన దేవదత్తుడు గురువు వద్దకు వెళ్లి కూర్చున్నాడు. అప్పుడు గురువుగారుచూచితివా దేవదత్తా ధర్మానుష్ఠాన ప్రభావము. ఎన్ని వేదములు చదివినను, ఎంత పాండిత్యమును సంపాదించినను, అనుష్ఠానము లేనిచో నిష్ప్రయోజనమే. సాధనతో జ్ఞానము, జ్ఞానముతో సాధన ఒకటి రెండవదానిని ఇనుమడింపచేయును. నీకు అనుష్ఠానము లేని జ్ఞానము ఏవిధముగ ఉపయోగ పడలేదో అదేవిధముగ జ్ఞానము లేని సాధన కూడా ఉపయోగ రహితమే. మొదటి విద్యార్ధి పరిస్థితి అదియే. ఏమి చేయాలో అతనికి తెలియలేదు. అతనికి సాధన ఉంది కానీ జ్ఞానము లేదు. రెండవ శిష్యునకు జ్ఞానము, అనుష్ఠానము రెండూ ఉన్నవి, తనకు గల జ్ఞానముతో ఏమంత్రము ఎప్పుడు ఉపయోగించాలి అనే విషయము అతనికి తెలుసు, పైగా అతనికి ఆ మంత్రములు తన అనుష్ఠానము వలన సిద్ధించి ఉన్నవి. ఒక సాధకునికి మంత్ర అనుష్ఠానము వలన సిద్ధి, మంత్రపరమైన జ్ఞానము రెండూ అవసరము. భక్తి, సాధన, సాధకునకు జ్ఞాన సముపార్జనకు మార్గములే. సాధన మాని జ్ఞానమును పొందుటగానీ, జ్ఞానములేని సాధనగానీ రెండూ మంచివిగావు.



BRTR yoga bimonthly Magazine

# Symbols - Explanation

## Line , Row and Angle

. . . . గతసంచిక తరువాయి

**Row**: 'రో' : వరుస : కొన్ని అస్థిత్వములు, ఒకే స్వభావము కలిగినవి గానీ, వేరు వేరు స్వభావములు కలిగినవి గానీ ప్రక్క ప్రక్కన విడి విడిగ ఒక పద్ధతిలో ఉండు దానిని 'రో' అంటారు.




ఒక రూప స్థితిలో 'రో' ఉండుటకు వీలు లేదు. ఎందు కనగా రూప స్థితిలో అనేక అస్థిత్వములు ఉన్నను అవి అన్నియు ఒక మాంగీ (గుంపు) గా ఒకదాని కొకటి మిలింకర్ ద్వారా అనుసంధానమై ఉన్నవి. అందులోని అస్థిత్వములు విడివిడిగా లేవు. అందువలన రూప స్తితిలో 'రో' ఉండుటకు వీలు లేదు. మానవ సిస్టమ్ లో స్థూలము నుండి మహాపరనిర్వాణా వరకు 100 రూప స్థితులు కలవు. ప్రతి రూప స్థితికి దాని కేంద్రములో ఆ సిస్టమ్ యొక్క అంశ ఉంటుంది. అట్టి అంశలు అన్నియు ఒక దాని క్రింద ఒకటి స్థాయీ బేధములో వర్టికల్‌గా వరుసగా ఉంటవి. ఈ అంశలు 'రో' లో ఉన్నవి అని అనవచ్చును. కానీ ఈ కేంద్ర స్థితులలో ఇండివిడ్యువల్ అంశతో పాటు మాంగ్ కూడా ఉంటుంది.

సిస్టమ్ లో మహాపరనిర్వాణా పైన కూడా ఆ సిస్టమ్ యొక్క అంశలు కలవు. క్రింది మాదిరిగనే ఆ అంశలు కూడా స్థాయీ బేధములో 'రో' లో ఉండును. కానీ ఇక్కడ అన్ని అంశలు ఇండివిడ్యువల్ యొక్క అంశలే. 'రో' లో ఉన్న ఈ రెంటి తేడాను గమనించాలి.

రెగ్యులేషన్స్ అనేవి హారిజాంటల్ గా రూప స్థితులలో పనిచేసి ఆ రూప స్థితి యొుక్క అంశనూ రూవ స్థితి ఉన్న స్థాయిలో మరల క్రిందకు జారకుండునట్లుగ(దిగజారకుండు నట్లుగ) ఎదిగి ఒదుగునట్లుగ చేయుటకు ఇవ్వబడినవి.

అందువలననే కాబోలు మనకు మాస్టరుగారు ఇచ్చిన గ్రహ సంబంధమైన రెగ్యులేషన్స్ లో ఎక్కడా 'రో' ప్రసక్తి రాలేదు.

అదే విధముగ 'రో' కు సంబంధించిన ప్రస్తావన ప్రిపరేటరీ కోర్సెస్ లో కూడా రాలేదు. అవి అన్నియును 'రో' లో ఉన్న అంశల స్థాయిలలోని ఆవరణలలో ఏర్పరచిన వివిధ కేంద్రములు, సర్కిల్స్ అగుట వలన.

ఈ 'రో' అనే ప్రస్తావన రెగ్యులేషన్స్ లో లేక పోయినను, మాస్టర్స్ ఎడ్జస్ట్‌మెంట్స్ లో, యం.కోర్స్ లో, కొన్ని టెంపరరీ ఎడ్జస్ట్‌మెంట్స్ లో కలదు. ఎడ్జస్ట్‌మెంట్స్ అన్ని కూడా ఇండివిడ్యువల్ అంశ యొక్క వివిధ స్థాయిలకు సంబంధిచినవి అగుటచేత వాటిని ఆ యా స్థాయిలలో స్థిరపరచుటకు ఇవ్వబడినవి.

వాటిని పరిశీలించి ఆయా సందర్భములను మనము తెలుసుకుందాము.

**1. Into cross formation double row sense.** (T.M.diary 28-2-1913)




నామ సంపూర్ణ భావము : మన సిస్టమ్‌లోని ఇండివిడ్యువల్ అంశలు వర్టికల్‌గా ఒక 'రో' లాగా సృష్టి కి అతీతమైన స్థాయిలో కూడా ఉన్నవి. దాని క్రిందుగా సృష్టిలో అనగా 'we' లెవెల్ క్రింద రెండు వరుసలుగ అనగా రెండు 'me' వరుసలుగ ఉన్నవి. మనకు ఇచ్చిన సింబల్ లో రెండు భాగములు గలవు. ఒకటి మేల్ సింబల్, రెండవది ఫిమేల్ సింబల్. ఈ రెండు సింబల్స్ 'we' లెవెల్ లో మిళితమై ఒక సింబల్ కావలయును. అంతవరకు ఇవి వేటికవిగ ఒక్కొక్క లెవెల్ లో తమ తమ స్థాయిలలో వాటి చుట్టూ అవి తిరుగుచుండును. తమ స్థాయి పెరిగినప్పుడు ఆ చలనతత్వము తన పై లెవెల్ లోనికి చొచ్చుకొని పోయి అచ్చట తన చలన తత్వమును స్థిరపరచుకొనుటకు మనకు రెండు 'రో' లు ఉన్నవనియు వాటిని నడుపుటకు ఒక 'we' ఉన్న దనిన్ని, దానికి అనుసంధానమై రెండు వరుసలుగ రెండు 'me' లు ఉన్న వనే జ్ఞానము మనకు కలిగించుటకు ఇవ్వబడిన నామము.





**2. To pulse heart bufflute truth in arrange building permanent hinting rows ten thousand fifteen hundred lacks sorter workings.**

(T.M.diary 6-6-1915)

**Buff** = తక్కువ శబ్దముతో ఎక్కువ వేగముగా ఊదుట

**lute = loote** = కొన దేలిన మొనలాంటి ఫోర్సుతో పొరలుగ పేరుకున్న మట్టి లాంటి మలినములను తొలగించుట.

నామ సంపూర్ణ భావము : హృదయ కుహరములోని సత్య పదార్థము, శాశ్వత రూప నిర్మాణమును చేయుటకు, సిస్టమ్ లోని అంశల వరుస ('రో') లోని వివిధ స్థాయీ బేధ స్థితులలో గల 10,000 స్థాయి గ్రేడ్ ను, 1500 స్థాయి గ్రేడ్ ను, అక్ష స్థాయి గ్రేడ్ (ఇవి ప్యూర్ లెవెల్స్ లోని అంశల వరుస లోనివి) లను ఉపయోగించి వాటి ద్వారా ప్రాణ శక్తిని ఫోర్సిబుల్ గా ఫోకస్ చేసి అతి తక్కువ శబ్దముతో మొన తేలిన ఫోర్సులతో సిస్టమ్ లోని వివిధ స్థాయిలలో పేరుకొని ఉన్న మట్టి లాంటి మలినములను జల్లించినట్లు చేయు క్రియావిధానమతో తొలగించి హృదయ కుహర స్పందనను క్రమబద్ధముగ పని చేయునట్లుగ చేయుటకు ఇవ్వబడిన నామము.

**3. Order course 2** నుండి

**Outer Suggession involving growths independenced Outer Rows.**

**Rows = to make in rowing =** వరుసలో ఉండునట్లు చేయుట

**Outer Suggession =** బయటి సూచన

మన యోగా సిస్టమ్ లో ఒక సాధకుడు తనలోని హయ్యర్ లెవెల్‌ను తన సొంత మాస్టర్ గా గుర్తించాలి. తన ఫిజికల్ మాస్టర్ సాధకుని సిస్టమ్ ను కోడి గ్రుడ్డును పొదిగినట్లుగ సాధకుని సిస్టమ్ ను తన అధీనములో ఉంచుకొని ఎప్పటికప్పుడు సాధకునికి సిస్టమ్ లో అవసరమైన మార్పులను, చేర్పులను ఫిజికల్ మాస్టర్ హయ్యర్ ఇచ్చు సూచనల ప్రకారము జరుగును. సాధకుని సిస్టమ్ ఫిజికల్ మాస్టర్ అధీనములో ఉన్నప్పటికి ఆయన సిస్టమ్ సాధకుని సిస్టమ్ కంటే ఇతరమే. ఒక సాధకునికి సూచనలు తన హయ్యర్ నుండి కానీ తన ఫిజికల్ మాస్టర్ హయ్యర్ నుండి కానీ వచ్చును. మరి

ఏ ఇతరమునకును సంబంధములేదు. పైనామములో చెప్పిన 'ఔటర్ సజెషన్' అనగా ఫిజికల్ మాస్టరుగారి హయ్యర్ యొక్క సజెషనే అయి ఉంటుంది.

నామ సంపూర్ణ భావము : తన ఆధ్యాత్మిక ఉన్నతికి తన సిస్టమ్ యొక్క ప్రక్షాళనకు అవసరమైన ఫిజికల్ మాస్టర్ గారి (ఔటర్ సజెషన్) సజషన్ తనలో పనిచేయుట వల్ల తన లోని స్వతంత్ర అవస్థ అయిన ఇండివిడ్యువల్ కు బాహ్యమునగల విశ్వ పరిణామములో తను జీవము తీసుకున్న మాంగ్ (గుంపు)లోని ఇతర అంశలన్నింటినీ వాటికి గల అనుసంధానము(మిలింకర్స్)లను విడగొట్టి వాటిని వరుసలలో ఉంచునట్లు చేయుటకు ఇవ్వబడిన నామము. దీనివలన ప్రక్షాళనా కార్యక్రమము వేగవంతమగును. కలిసి ఉన్న వాటిని తొలగించుట కంటే విడి విడి గా ఉన్న వాటిని తొలగించుట తేలిక.

**4. Order course 4** నుండి

**In rows fitup sthoola adhikya absolute swan mind in outer intellect in form the mind auto suggession.**

**absolute swan** = ప్రస్థుత సృష్టి కర్త =యం.టి.ఎ.

**sthoola adhikya absolute swan mind** = స్థూల మనస్సు కంటే ఆధిక్యముగ అధిక స్థాయిలో ఉన్న యం.టి.ఎ. యొక్క మనస్సు

**In rows fitup** = మన సిస్టమ్ లోని అంశల 'రో' (వరుస) లో అవసరమయిన అమరికలను అమర్చుట

**auto suggession** = స్వయం సూచనలు = తన అంతరము నుండి తన స్థూల మనస్సు నకు వచ్చు సూచనలు

నామ సంపూర్ణ భావము : మన సిస్టమ్ లోని రూప స్థితులకు బాహ్యమున గల యం.టి.ఎ. గారి బుద్ధి కుశలత ద్వారా మన రూప స్థితుల మనస్సునకు అవసరమయిన సూచనలు వాటంతట అవే వచ్చునట్లుగ మన సిస్టిమ్ లోని ఇండివిడ్యువల్ యొక్క అంశల 'రో' (వరస) కు అవసరమయిన అమరికలను అమర్చగలందులకు ఇవ్వబడిన నామము.





**5. Test course** నుండి

**Auxilier Lever very penetrate independenced inner rows throughout the molecules.**

**Auxilier Lever** = ఒక పనిని తేలికగా చేయగలందులకు ఉపయోగించు 'బెట్టు' లాంటి సహాయకారి (ఫిజికల్ మాస్టర్)

**Rows = to make in rowing** = వరుసలో ఉండునట్లు చేయుట

**molecules** = కొన్ని అణు సముదాయములు అనుసంధానమై ఉన్నదానిని మాలిక్యూల్ అంటారు. మన సిస్టమ్ లో మహా పరనిర్వాణ నుండి స్థూలమువరకు ప్రతి లెవెల్ ఒక మాంగీ యే. అనగా ప్రతి లెవెల్ ఒక మాలిక్యూలే. ఇక్కడ మాలిక్యూల్స్ అనుట వలన అన్ని లెవెల్స్ లోని మాంగీలు అని అర్థము.

**throughout the molecules** = అన్ని మాంగీలలో పరిపూర్ణముగ, ఆమూలాగ్రముగ, సమగ్రముగ

నామ సంపూర్ణ భావము : ఒక సాధకుని సిస్టమ్ ను బాగుపరచుటకు సహాయకారిగా ఉన్నటువంటి (ఫిజికల్ మాస్టర్) వాని యొక్క స్వతంత్ర స్థితిని పొందిన అతని అంతర్ స్థితి (ఫిజికల్ మాస్టర్ గారి యొక్క ఇండిపెండెన్స్డ్ ఇన్నర్, సాధకుని సిస్టమ్ లో పరిపూర్ణముగా, ఆమూలాగ్రముగ, సమగ్రముగ, చొరబడి, ప్రవేశించి సిస్టమ్ లొని అన్ని లెవెల్స్ లో గల మాంగీలు గా ఉన్న మాలిక్యూల్స్ లోని అన్ని అస్థిత్వముల బంధనములను విడగొట్టి ఆ అస్థిత్వములను ('రో') వరుస లో ఉండునట్లు చేయగలందులకు ఈ నామము ఇవ్వబడినది.

**6.To good iron row heart keep up any coating fit up to the bones boring.** (T.A. diary 30-4-1914)

**iron** =చలువ చేయుట = ముడుతలు లేకుండా చేయుట

**bones boring** = ఇడ పింగళ సుషుమ్న నాడులను తోలచుట

**To good heart keep up any coating** = హృదయము ఒక గుహ్యాము.

నామ సంపూర్ణ భావము : అనగా అది ఒక గుహ లాంటిది. ఆ గుహ స్థూలము యొక్క అంశ నుండి మహాపరనిర్వాణ అంశ వరకు ఆ తరువాత 'గుడ్' వరకు ఇంకా ఆపైన ప్యూర్ లెవెల్స్ వరకు కలదు. ఈ అన్ని లెవెల్స్ లో ప్రతి అంశ చుట్టూ మాంగీగా అనేక అంశలు ఒకదాని కొకటి అనుసంధానమై ఉన్నవి. వాటిని పై నామము ద్వారా వేటికవిగ విడగొట్టి అనేక వరుసలను ఏర్పాటు చేయుట జరిగినది. ఆ వరుసలు క్రమముగ అనగా తిన్నగా లేక వంకర టింకరగా ఉన్నవి. ఈ నామము ద్వారా వాటి వంకరలను ముడుతలను పోటొట్టుటకు ఇడ పింగల సుషుమ్న నాడులను తొలచుకుంటూ 'రో' ల వంకరలను తిన్నగ చేయుటకు ఈ నామము ఇవ్వబడినది.

**7. Pituitary regulation for blood purication** నుండి

**Wait high ground sympathetic high rows connected by bomb voice of the fire saint calling roll.**

**saint calling roll** = మన సిస్టమ్ లోని ఋషి లాంటి పవిత్ర పురుష తత్వము (ఉన్నత స్థాయి లోని అంశ) తనకంటే తక్కువ స్థాయిలోని అంశకు తన చుట్టూ తాను తిరుగుచు ఈ విధముగ చేయమని చెప్పుచున్నది.

**voice of the fire** = ఫైర్ లెవెల్స్ అయిన స్థూలమునుండి మహాపరనిర్వాణా వరకు గల లెవెల్స్ లోని కేంద్రములనుండి వెలువడు శబ్దములు

మన సిస్టమ్ లొని ఋషి తత్వము అయిన పవిత్ర పురుష తత్వము నుండి ఈ విధముగ చేయమని చెప్పు ఆజ్ఞలకొరకు ఎప్పటి నుండో నిరీక్షించుచున్న ఉన్నత స్థానములోని ఉన్నత అస్థిత్వము యొక్క ఉన్నత ఆద్రహృదయము దాని ఆజ్ఞ ప్రకారము ఫైర్ లెవెల్స్ అయిన స్థూలమునుండి మహాపరనిర్వాణా వరకు గల లెవెల్స్ లోని కేంద్రములనుండి వెలువడు శబ్దముల ద్వారా సిస్టమ్ లోని 'రో' లతో అను సంధానమగుటకు ఇవ్వబడిన నామము. ఇక్కడ 'రో' గురించి చెప్పిన విషయములు కొన్ని మాత్రమే. ఇలాంటివి ఎన్నో.

మిగతా ..... తరువాయి సంచికలో





# భక్తి - ఆర్తి - జ్ఞానము - సాధన

ప్రతి మానవుడు తను ఏదో ఒక లతీత శక్తి బంధములో ఇమిడిపోయి తన జీవన విధానమును కొనసాగించుచన్నాడు అనే విషయము ప్రతి వానికి ఎప్పటికో అప్పటికి అర్ధమగుచునే ఉన్నది. ప్రతి వాడు సుఖమునే కోరుకొనును. కానీ సుఖ దు:ఖములను అనుభవించును. తన జీవితమును తను కోరుకొనిన విధముగ జరుగునట్లుగ చేసుకొనుటకు స్వేచ్ఛ లేదు. ఇది అందరకు తెలిసిన విషయమే. తన కోరిక తీరుట కొరకు తనమీద అధికారము గల వాటికి, లేక తనకు సహాయ పడగల వారిని ఆశ్రయించుట జరుగుచున్నది. ప్రతి జన్మ యందు తను పడు ఇబ్బందులను భరించలేక ఎల్లప్పుడు ఆనందమును పొందవలెననెడి ఉద్దేశ్యముతో తన సొంత సామర్ధ్యమును వెలుగు లోనికి తేలేక ఇతరులపై ఆధారపడుట జరుగుచున్నది.

అందువలన తన ఆర్తిని (కోరికను) తీర్చుకొనుటకు తనకు అర్ధము కాని దైవత్వము మీద ఆధారపడుట, దైవారాధన చేయుట, అదియే ముదిరి భక్తిగా మారుట జరుగుచున్నది. తనకంటే ఎక్కువ తెలిసిన వారిని ఆశ్రయించుట, వారిని పూజించుట, వారికి అనేక విధములుగ తనని తాను అర్పణము చేసుకొనుట జరుగుచున్నది. ఇది ఆసరాగా తీసుకొని స్వార్ధపరులు తమకు అర్హతకు మించి దైవాంశములను ఆపాదించుకొనుట, తద్వారా దోచుకొనుట, సర్వసామాన్యమైపోయింది.

"కాననివాని నూతగొని కానని వాడు కానని భంగి" అన్నట్లు వారికి మోక్ష మార్గము అనుభవమునకు రానిదే ఇతరులకు మార్గదర్శకులెట్లుగుదురు.

ఆర్తి తో కూడిన భక్తి ఆర్తిని తీర్చును గాని మోక్షమునివ్వదు. భక్తిని పొందుటకు ఆర్తి కారణమైనను, సరియైన గురువు, సాధకుని ఆర్తిని తీర్చు మార్గమును చూపవలయును, అదే విధముగ ఆ ఆర్తిని అడ్డము పెట్టుకొని తన వద్దకు వచ్చిన భక్తునకు అతనిని సాధకునాగా మార్చి, మోక్ష మార్గమును చూపవలయును. మోక్ష మార్గమైన సాధన యందు సాధకులకు కలిగే సంశయములను తీర్చు సామర్ధ్యము కలిగిన సద్గురు సాంగత్యము దొరుకుట సాధకుని అదృష్టము. సాధకునికి సాధనలో

వచ్చు అనేక మైలు రాళ్ళ గుర్తింపును సాధకుడు గమనించునట్లు చేయుటయే సద్గురువు యొక్క బాధ్యత. రామకృష్ణ పరమహంస, రమణ మహర్షి వంటి సద్గురువులు దొరకనప్పుడు శాస్త్ర గ్రంధాలే శరణ్యమవుతాయి.

శాస్త్ర గ్రంధాలు మార్గమేమిటో మాత్రమే చెబుతాయి. ఆ మార్గం తెలుసుకునేవరకే ఆ శాస్త్ర గ్రంధాల ఉపయోగం. ఆ మార్గం తెలుసుకొని నడుంబిగించి ఆ మార్గాన్ని అనుసరించి అంతు చూస్తేనే ప్రయోజనం. కానీ మార్గాల అన్వేషణ ఆ మార్గాల గురించి తర్క వితర్కాలు, వాదోపవాదములు చేస్తూ కాలం వృధా చేయటం నిరర్ధకమే. మోక్ష మార్గాన్ని అవలంభిస్తున్నప్పుడు కలిగే సంశయాలను తీర్చుకొనుటకు శాస్త్ర గ్రంధాలను పున: పున: పరిశీలించ వచ్చు. అంటే సాధకులకు సంశయ నివృత్తికి, మార్గ నిర్దేశానికి ఉపయోగించటమే శాస్త్ర గ్రంధాల ఉపయోగం. గురువులనుండి శాస్త్రం వింటే మరింత ఉపయోగ పడుతుంది. సద్గురువులు దొరికినప్పుడు శాస్త్ర గ్రంధాలను మళ్ళీ మళ్ళీ చదివి సరిగ్గా అర్ధము చేసుకోవటానికి ప్రయత్నించాలి.

శాస్త్రం అర్ధం తెలిస్తే గాని సాధన చేయలేం. సాధన చేస్తే గాని శాస్త్రం అర్ధం గాదు. మరి దీనికి సమాధానం ఏమిటి? శాస్త్ర అధ్యయనం, సాధన ప్రక్క ప్రక్కన నడుపవలసి వుంటుంది. ఏకాంతంలో ఏకాగ్రతతో సాధన కొనసాగిస్తేకానీ అర్ధం కాదు.

ఏకలవ్వ విద్యా పద్ధతిని మార్గదర్శకంగా తీసుకొని సాధన చేయాలి. మన స్థూల గురువు మన అనుమానాలను తీర్చలేక పోయినను ఆయన హయ్యర్ ఫారమ్ స్థూలము కంటే జ్ఞానవంతమై ఉంటుంది. అది ఎలాంటి వికారములకు లోనుగాకుండా ఉంటుంది. మనము చేయవలసినదల్లా మన స్థూల గురువు యొక్క హయ్యర్ ఫారమ్ తో అనుసంధానమును, 'ఐడెంటిటీ' ని పొందగల ధ్యానమును అలవాటు చేసుకోవాలి. అప్పుడు మనకు వచ్చే అనేక సమస్యలకు సమాధానం మనం అర్ధం చేసుకునే విధంగా మనము గ్రహించగలుగుతాము.

గురువాక్యముల పట్ల శ్రద్ధ వుంచి, శాస్త్ర వాక్యముల పట్ల విశ్వాశం ఉంచుకుంటే అదే సాధనకు మంచి మార్గం లవుతుంది.

కేవల గ్రంధ పఠనము వలన జ్ఞానం రాదని, అనుభూతుల వలన మాత్రమే





అది సిద్ధిస్తుందని తెలసుకోవాలి.

కొంత మంది గ్రంథ పారాయణ చేస్తూ వుంటారు. వారు ఆర్తి తో మాత్రమే ఆ పని చేస్తారు. వారికి గ్రంథ పారాయణ వలన తన కోరిక తీరినదని అనుకుంటారు. నిజమునకు ఆ కోరిక తీరుటలో గల రహశ్యం ఏమిటంటే, వారి కోరికకు వారి సంకల్ప బలం తోడవటం, జాతక రీత్యా వారికి ఆ పరిస్థితులు  రావటం జరిగి ఆ పని అవటం జరుగుతుంది. కానీ మనం పారాయణ వలననే జరిగింది అని అనుకుంటాము.

అన్నింటికి మాస్టరుగారే ఉన్నారు అంతా ఆయనే చూసుకుంటాడు అని అనుకునే వాళ్ళూ ఉన్నారు. ఆవిధంగా భావించటము మంచిదే అయినా అలాంటి మనస్తత్వంవల్ల మనలో దౌర్బల్యం ప్రవేశించి క్రియాశూన్యత రాకూడదు. ఒక గదికి వేసిన తాళం తియ్యాల్సి ఉంటే నాకు మాస్టరుగారు ఉన్నారు, నేను ఆ గదిలోపలకు వెళ్ళవలసి ఉంటే ఆ తాళం దానంతట అదే తీయబడుతుంది అని అనుకొనుట మూర్ఖత్వం అవుతుంది. తాళం, తాళం చెవితో తీయ్యాలి అనే జ్ఞానం ఉండాలి. క్రియాశీలత ఉండాలి. పనిజరగాలి.

సాధకునికి భక్తి వలన జ్ఞానము, జ్ఞానము వలన భక్తి స్థిరపడాలి.

ఏకలవ్యునికి గురువుమీద భక్తి, సాధనలో శ్రద్ధ ఉండి ఆయన తన గురువు సూక్ష్మ రూపము మీద లక్ష్యము పెట్టుకొని విద్యనభ్యసించారు. అతనికి గల భక్తి, శ్రద్ధల వలన 'ఇంట్యూషన్' (అంతర్భావ ప్రేరణ, స్ఫురణ) ద్వారా జ్ఞాన బోధ జరిగినది. దానిని అభ్యాసములో పెట్టుట వలన జ్ఞానము పరిణామము చెందినది. స్థిరీకరింపబడినది. ఇక్కడ భక్తి జ్ఞాన సముపార్జనకు ప్రేరణ అయినది.

సాధకుడు జ్ఞాన మార్గమును అవలంభించిన, అతను విషయ పరిశీలన, విశ్లేషణ, అవగాహన ద్వారా తనలోనే దైవీయ శక్తి సామర్ధ్యములు కలవనే జ్ఞానము పొంది వాటి ఉపాసన ద్వారా తన ఆత్మ జ్ఞానమును పెంపొదించు కొనవచ్చునని గ్రహించి, భక్తి ప్రపత్తులను పెంచుకొనుట సరియయిన మార్గము. అంతియే కానీ జ్ఞానము వలన ఒక బోధకుడుగా మారి సాధకుడుగా ఎదగక పోయిన అధోగతియే. ఈ రెండు మార్గములు సాధకుడు అనే నాణెమునకు రెండు వైపులు అయి నాణెము నాణ్యతను సాధన మెరుగు పరుస్తుంది.

# పరమశాంతి

తత్వరాయరని ఒక మధ్యయోగి, ఆయన తన గురువు అయిన స్వరూపానందులు పై యొక 'భరణి' ని రచించారు. అది చదివిన పండితులు ఆ రచనను అధిక్షేపించారు. ఆ 'భరణి' రచన యుద్ధంలో పరాక్రమముచేత వేయి ఏనుగుల హతమార్చిన వీరుని విషయంగా వ్రాసి ఉంటే సముచితంగా ఉండేది. స్వరూపానందులు వట్టి అలుసులు. మనుషులు అడయాడని ఏ తావుల్లోనో కూర్చొని కాలం గడుపుతారు. వానిపై ఈ స్తుతి ఏమిటి? మీ మహర్షి చేసిన ఘనకార్యాలేమిటి అని వారు వ్యతిరేకించారు. తన రచనను వ్యతిరేకించిన వారినుద్దేశించి తత్వరాయడు వారికీవిధంగా చెప్పారు. వారు పరమ శాంతి స్వరూపులు. "పశుప్రాయులైన సామాన్యులు వారి వద్ద మానవులవుతారు. సుఖావహమైన అంతశ్శాంతిని మించిన మహాద్భుతముండునా? అది వారికున్నది. మీరొకమారు మా గురువర్యుల వద్దకు వచ్చి వారొక్కవ్రేటున వేయి ఏనుగులను చంపగలరో లేరో పరిశీలించవచ్చును అని అన్నారు. వారు స్వరూపానందులను పరీక్షించుటకొరకు వారి వద్దకు వెళ్ళారు.

వారు స్వరూపానందుల వద్దకు వెళ్ళగనే ఒక్కరూ కిమ్మనలేదు, కమ్మనలేదు. మూగలై పరమ శాంతితో మునిగి, నిశ్చలులై కొన్ని దినాలే గడిపారు. వారికి మళ్ళీ చైతన్యం వచ్చాక గురుశిష్యులకు ఇద్దరికి తమ తృప్తిని ప్రకటించారు. 'స్వరూపానందులు యుద్ధవీరులందరికంటే మిన్న. వేయి ఏనుగుల చంపుట కంటే ఏన్నో మణుగుల కష్టమైన అహంకారమును దహించి వేయగలిగారు అని వారిని ప్రశంశించారు.

ఎక్కడ ఏ ఆవరణలో పరమ లక్ష్యమైన మోక్షము కొరకు సాధన చేయ బడునో అక్కడ పరమ శాంతిని పొందవచ్చును. పీస్ ప్యూరిటీ ప్యూర్ లవ్ అనేవి ప్లెంటీగా పొందుటయే సాధకుని లక్ష్యమై ఉండాలి. మహత్ముల సాన్నిధ్యానికి ఏకైక లక్షణము పరమ శాంతిని పొందుటయే. ఆ పరమ శాంతిని ఎన్ని సంవత్సరములు సాధన చేసినను, పొందలేకున్న ఆ సాధన వ్యర్ధము. అశాంతిని దాచుకొని శాంతిని భూషణముగ వేసుకుంటారు. మనయోగము దాచుకున్నదానిని ఏదో ఒక రకంగా బయట పడేస్తుంది. ఇది భ్రిక్తమును రహితము చేస్తుంది. ఇది అనుభవమే.





# M.T.A.Letters

## Letter No:9

గతసంచిక తరువాయి . . .

**(32/63/1** లో పిల్లవాని జననము గ్రహసంబంధముగ జరుగలేదు అని చెప్పబడినది. ఇప్పటివరకు సృష్టిలో ప్రతి జీవి పరిపాలకులు అయిన గ్రహముల సంబంధములతోనే జననము జరిగినది. ఇప్పటివరకు సృష్టిలో స్త్రీ పురుషుల కలయికతో నూతన జీవము ఉద్భవించుట సహజ పరిస్థితి. కానీ స్త్రీ పురుషుల కలయిక లేకుండా కూడా జనన ప్రక్రియ జరుగుట వినియున్నాము. వాటిలో కొన్ని

1. కన్య పురుష సంబంధము లేకుండా పిల్లలను కనుట
   1. ఏసు జననము 2. పాండవుల జననము
2. స్త్రీ గర్భాశయము ప్రమేయము లేకుండా పురుషుడే ఇంకొక పురుషునకు జన్మ నిచ్చుట - మాంధాత జననము
3. పుడుతూనే ఒక జ్ఞాన మూర్తిగ పుట్టుట - పరాశర మునికి వ్యాస మహర్షి జననము
4. కడుపులోనే విద్యనేర్చుకొను విధానము - అభిమన్య జననము

ఈ విధముగ ఎన్నోరకముల జననములు జరిగినవి. అవి అన్నియు అద్భుతములే అయినను ప్రతి జన్మ కూడా గ్రహ సంబంధమైనవే. కానీ చందూ జననము మాత్రము గ్రహ ప్రమేయము లేకుండా జన్మించెనని చెప్పబడినది.)

**40/64/1 :** శిష్యుడు అయిన సుందరమును నేను ప్రక్కన పెట్టదలచి అతనిని మత్తులో ముంచివేయునట్లుగ చేసితిని అందువలన అతను స్థూలముగ స్మృతి తప్పినట్లుగ కనబడుచున్నాడు. ఈ ధ్వని సంబంధ ముఖ్య విషయములు, వీటి పుట్టుక ఎవరినుండి జరుగుచున్నదో, వీటి అభేజ్యస్థితి, నిజస్థితికంటే భిన్నముగ కనబడెడు వీటిని బహిరంగపరచకుండుటకు ఈ అంతుచిక్కని ఉపదేశములను జిజ్ఞాసతో మాత్రమే ధరించవలసినది. యుక్తమైన ఉపదేశములు జీవాట్యూబ్ నందు ఉన్నందున ప్రవహించు

ప్రాణము అపభ్రంశము చేయుచున్నందున, నేనుదయతో నిర్మాణ సూత్రముల సున్నిత ఫలితములను సూక్ష్మరీతిలో ఇచ్చి ఉన్నాను. అతను మాస్టరుగారి మీడియములలో ఇంకొకరిని ఎన్నుకొని వ్రాతపనిలో వచ్చు ఉపదేశములనుగ్రహించ వచ్చు, కానీ అపనమ్మకముతో, సందేహముతో, సంకోచముతో, ముందు వెనుక లాలోచించుచూ, మగతలో పనిలో ఉండవద్దు. అతనికి, ఇతరులకు అర్ధము కాని విధముగ పవిత్ర అనుసంధానములతో మెలి పెట్టబడి నాడుల ద్వారా విద్యుత్ ప్రవాహమునిచ్చి, గ్రాహ్యస్థితిని వేగవంతముచేసి, ప్రకాశవంతమైన భాగముల తీరును తెలియునట్లుగ చేయగల సామర్ధ్యము నాకు కలదు. దేవుడు మనుష్యులకు తెలియబడడు అని వాదించు మాస్టరుగారి శిష్యుడైన సుందరము యొక్క గుణమును నేనుగ్రహించి అతనికి మరికొంత శాస్త్రీయవిజ్ఞాన విషయములను ఉదహరించి, ఏమరుపాటును తొలగించి, అతని గుణములను చెడగొట్టు ఇబ్బందులను తీసివేసి, అతనికి దు:ఖము మొదలగు వాటినుండి ఉపశమనమును కలుగజేసి, అతని కార్య కారణ భారమును తొలగించెదను.

**41/65/1 :** జీవనార్ధము గాక అసక్తి వలననే యోగాభ్యాసము చేయువాడైన మాస్టరుగారి శిష్యునకు నేను, దివ్య పోషకము అయిన అమృతమును అతను గ్రహించు ప్రాణముతో మిశ్రమపరచి అతనికి అనుకూల విధముగా సంబంధ పరచి విశ్లేషణతో మెచ్చుకొనునట్లుగ, ఫలితమును వెంటనే పొందునట్లుగ చేసెదను.

**42/66/1 :** ఔదార్యముతో మీకు ఇవ్వబడిన ఫలితపు పర్యవసానము మీకు సరియయినదియై మీ దగ్గిర బంధువుల అత్యాసను తోలగించి వారిని మీదగ్గిరకు చేర్చును.

**43/66/2 :** నాఅంతట నేను గంభీరముగా, బాహాటముగా చెప్పుచున్నాను. మీ పోగ్రామ్‌లో ఏమీ లేనప్పటికీ, నా మర్యాదకు తక్కువైనప్పటికీ, మీరు పరీక్షించి విశ్లేషణ చేసుకొనుటకు, మీ కొరకు, వివిధనిష్పత్తులలో వ్యుత్పత్తి చేసి, మీకు తెలియునట్లుగా ఇవ్వటము జరిగినది. నా ఊహను నేను గౌరవిస్తూ, నీకు ఉపశమనమును, విశ్వాశమును కలుగజేయుదును. మీయొక్క విశ్వాసముతో మీరు ఇతరులకు వారి వ్యాధి కారణమును తొలగించి, ఫలితమును చూపి, వారికి





ఉపశమనమును, విశ్వాశమును కలుగజేయగలరు. దీనిని అర్ధము చేసుకొనుట కష్టము అయినప్పటికీ, మీ ఇద్దరి విషయములో అది మీకు అర్ధమగునట్లుగ చేసి, ఇతరులకు మీరు పరహితార్ధము బోధచేయగల స్థితిలో మిమ్ములను ఉంచెదను.

**44/67/1 :** అర్ధమును పోలునట్టి ఉచ్చారణ గల శబ్దము (onomatopoeia) ల ఉచ్చారణ, వాటి అనుకరణ సత్యమైన ఫలితములనిచ్చును. వాటికి సాంకేతిక చిహ్నములను, తీక్షణమైన ఒక పద్ధతిని ధ్రువీకరించి, వాటికి అపూర్వమైన ఇంద్రియ గోచర దృక్ పటమును ఏర్పరచి, ఒక ప్రత్యేకమైన పద్ధతిలో అవి నిలిచి ఉండునట్లుగ మార్పుచేసి, వాటి యందుగల అనుమానములను నివృత్తి చేయగలను.

(ప్రతి శబ్దమునకు సాంకేతిక పటమును ఏర్పరచుట, వాటికి అపూర్వమయిన శక్తి సామర్ధ్యములను పొందుపరచుట, నూతనమైన క్రియా విధానములను ఏర్పరచుట, వాటికి తగిన స్థానములను ఏర్పరచుట, అవి తెలియునట్లుగ దృగ్గోచర మగునట్లుగ చేయుట మనయోగములో నూతన విధానమై ఉన్నది.

ఉదాహరణ: ‘ in ’ అనే శబ్దము. దానిని ఒక కేంద్రముగ చేసి ఆ కేద్రమునకు క్రియా విధాన పరిధిని ఏర్పరచుట, దానిచేత ఇంకొక కేంద్రమునొ, ఇంకొక చక్రమునో ప్రతిష్టింపచేయుట, దానికి ఇంకొక సాంకేతిక నామమును పెట్టుట మొదలగునవి మన యోగ ప్రక్రియ. మనకు గల ఎన్నో సూక్ష్మ లెవెల్స్ లో ఒక లెవెల్ నుండి ఇంకొక లెవెల్ కు ఒక ఫోర్సు ను చొచ్చుకొని పోవు నట్లుగ చేసి ఆ లెవెల్ లో ఆ ఫోర్సు తో ఇంకొక ఫోర్సు ను ఉద్భవింపచేసి అది అక్కడ కార్యనిర్వహణ చేయునట్లుగ ఏర్పాటు చేయుట ఈ యోగములో ఏర్పరచబడ్డ విధానము.ఈ విధముగ ఏర్పాటు చేయబడ్డ అనేక ఫోర్సులచే అనేక సాంకేతిక శబ్దముల నేర్పాటు చేసి, ప్రత్యేకముగ గానీ, సంఘటితముగ గానీ ఆజ్ఞల ద్వారా అనేక కార్యక్రమములను జరుగునట్లుగ చేయుట, ఆ జరిగిన వాటిని సాధకునకు అనుభవమునకు వచ్చునట్లుగ చేయుట ఈ యోగము నందు గల ప్రత్యేకత.)

**45/67/2 :** ఇప్పటివరకు మోటుగా, దీర్ఘకాలము పురుగులు పట్టి బద్ధకముగా, ఎలాంటి ఉన్నతి లేక, సర్వ జనులు సంకలనీకరణము ద్వారా సంపాదించిన ఆదాయముతో నున్నవారిని, దత్తత తీసుకొని వారికి లాభకరమైన భావములు సులభముగ జరుగునట్లుగ చేయగలిగి, ఫలితములను ఇవ్వగలిగిన విధముగా ఈ నూతన నిర్మాణ సూత్రములు

ఇవ్వబడినవి. (ఈ వాక్యములు అతి ముఖ్యమైనవి. అర్థము చేసుకొనవలయును.)

**11-10 పి.యం.** కుంభకోణము

**46/68/1 :** ప్రస్తుతము ఆలోచింపబడు విషయము **11-10** పి.యం. కు తీసుకొనవలసినది.

**11-10 పి.యం.**

ఈ సత్యమైన విషయము నమ్మునట్లు చేయడమయినది. వీటికి అవసరమైన జాగ్రత్తలు మీరు గ్రహించినందులకు నాకు ఆనందముగ నున్నది. ఇతరులు, దీర్ఘకాలము కదలకుండా ఉన్న రోగములకు ఈ నూతన విధానములోని శబ్దముల అనుకంపముల ద్వారా ఉపశమనమును ప్రత్యక్షముగ పొంది నమ్మకమును ఏర్పరచుకొనగలరు.

**47/68/2 :** ఈ విషయములను మాస్టరుగారు నమ్మునట్లుగ చేయుటకు శిష్యునికి గట్టి అనుభవమును ఇవ్వటము జరిగినది. మీ శిష్యుడు ఈ విషయముయొక్క రెండు పార్శ్వములను తెలియచెప్పి మిమ్ములను ఒప్పించినందుకు నాకు సంతోషముగ నున్నది. నిన్న దయ చూపబడిన జీవి, తను చేసిన విచారణ ఫలితము వలన తను తనలోని బాహ్యపదార్థముల ఉద్యమమును, బాహ్యపదార్థములను తొలగించుకొని, ఉపశమనమును, విశ్వాసమును పొంది తృప్తి చెందెను. రెండు బాహ్యపదార్థములు నిన్న కలిసిపోయి కుప్పకూలిపోయి, రక్త స్రావము అయి ఉపశమనమును పొందినది. అందువలన వానికి ఉపశమనము, నమ్మకము రెండూ కలిగినవి. ఆ పరిస్థితులలో అనుకంపనస్థితి వేగవంతముగ పనిచేసి ఆ విధమయిన ఉపశమనమును ఇచ్చినది. **ప్రతికూల కంపనము, అనుకూల అనుకంపనములు రెండూ ఒకదానిపై ఇంకొకటి వ్యవహారమును నడిపినవి.** నేను ఆ విషయములో బాగా స్పందించాను. తక్షణమే ఎంతో కొంత ఉపశమనము రావాలి అని ఆజ్ఞాపించాను. ఆ బాహ్య పదార్థము అతనికి ఆవిధముగ ఇబ్బంది కలుగచేయవలెనని చూచినది. ఏమైనప్పటికి మనవిధానము ఉపశమనమును ఇచ్చినది.

(బాహ్యపదార్థముల ఉద్యమము - పరదేశీయ వృత్తుల ఉద్యమము. పరదేశీయ పదార్థములు ప్రతికూల కంపనమును ఇచ్చి రోగమును తగ్గకుండా చూచుచున్నది)

మిగతా . . . . . రాబోవు సంచికలో





## దివ్య యోగము

మాస్టర్ సి.వి.వి. ఈ యోగాన్ని భ్రిక్త రహిత తారక రాజయోగము అని పేరు పెట్టినారు. భ్రిక్త అంటే మరుగైనది. కంటికి కానరానిది. అది ఏమిటంటే పూర్వ జన్మ కర్మ(పాపాలు) నాభి స్థానానికి క్రింది భాగములో వుండును. 'రహిత' అంటే తొలగించటము, సమసిపోవటము. తారక అంటే శ్రేష్టమైన, ఉన్నతమైన, రాజయోగము అంటే సన్యాసి కాకుండా గృహస్థాశ్రమములోనే ఉంటూ ఈ యోగాన్ని అభ్యసించటము.

**అవాలోచిత ఆలోచనలు గలవారు, "భ్రిక్త రహిత తారక రాజ యోగ సిద్ధిని ప్రసాదించి ఉద్ధరింపుడు" అని అనేక సార్లు స్మరించిన, ఆలోచనా రహితముగ నుందురు. దీనికి సంఖ్యా నియమము లేదు, కాల నియమము లేదు. జీవితాంతము చేయవలయును. ఆలోచనలు ఉన్నప్పుడు చేయుట చాల అవసరము.**

ప్రాచీన కాలములో 64 యోగములు వుండేవి. ఇది 65 వ యోగము. 65 వ యోగము కాబట్టి ఈ యోగానికి 'న్యూ యోగ' అని పేరు పెట్టారు. ఈ యోగానికి సంబందించిన అన్ని విషయాలు సైంటిఫిక్ గా, శాస్త్రోక్తముగ తెలపడము చేత ఈ యోగానికి సైంటిఫిక్ యోగా అని కూడా పేరు. (ఇండిపెండెన్స్ డిక్లరేషన్ తేది 1-7-1910 ఇంకా మహాత్మా లెటర్స్ వాల్యూమ్‌లు 1-3)

ఇంకా ఈ యోగము కుండలినీ యోగమని, ప్రాక్టికల్ యోగమనీ, పతంజలి యోగమైన అష్టాంగ యోగమని కూడా పేర్కొనబడినది. **(ఈపేర్లు మాస్టరుగారు పెట్టినట్లుగ ఎక్కడా కనబడుటలేదు)**

మాస్టర్ సి.వి.వి. అని సాధన చేసేవారు ఆహారం తక్కువగా తిన్నా అతను బలహీన పడడు. అతని శరీరఅవయవములన్నీ సక్రమంగా పనిచేస్తాయి, అవి క్షీణించే స్థితిలో ఉండవు. **30 సంవత్సరముల వయస్సు లో ఉన్నట్లు ఉంటాడు.** నిగ్రహంతో ఉంటాడు. అతని ఆలోచనలు సరిగా పనిచేస్తాయి. అతను ఇది కావాలి అని అనుకుంటే అది అవుతుంది. అతను అవును అంటే అవును. కాదు అంటే కాదు. ఇది మాస్టరుగారినుండి అతని ద్వారా వస్తుంది. (డై.పుట 452)

ఈ యోగం **రక్త మాంసాదులతో కూడిన మానవ శరీరం నశించి పోకుండా ఉండటానికి,** నవగ్రహాలకు లోబడకుండా జీవించడానికి, ఈ స్థూల శరీరం ప్రజ్ఞను

కోల్పోకుండా స్పృహలో ఉండగనే మానవ శరీరంలో రోజూ జరిగే మార్పులను క్రమ క్రమంగా తెలుసుకోవడానికి అన్ని రకాలయిన ఆత్మ జ్ఞానాన్ని సంపాదించడానికి ఈ యోగా స్థాపించ బడినది.

ఈ సృష్టి రహస్యాలను అంటే ప్రపంచం ఎందుకు పుట్టింది? ఎలా పుట్టింది?అనే విషయాలు సులభమైన రీతిలో, చదువుకున్న వారికి చదువుకోనివారికి, ధనికులకు, పేదలకు సంసార జీవితంలో ఉండగానే అన్నివిషయాలు తెలిపి, రోగాలు, ముసలి తనము, చావు లేకుండా సుఖంగా జీవించడానికి, **మనమేకాదు, మనతో సన్నిహితంగా సంబంధం కలవారు కూడా ఈ ఫలాన్ని అనుభవించడానికి** ఈ యోగం ప్రారంభించబడినది. ఏ విధమయిన మినహాయింపులు లేకుండా ప్రపంచం లోని అందరు మానవులు తమలో దాగి ఉన్న బ్రహ్మంను, కుండలిని లోని దివ్య శక్తి ద్వారా స్పృహలో వుండగనే దర్శించి మీలో కలిగే సందేహాలను అంతరాత్మ శక్తి ద్వారా తెలుసుకోవడానికి ఈ యోగము స్థాపింపబడినది.(ఇండిపెండెన్స్ డిక్లరేషన్ 1-7-1910)

భక్తి, శ్రద్ధ, విశ్వాశం, ఆలోచనా రహితంగా అతి జాగ్రత్తతో రూల్స్ - రెగ్యులేషన్స్‌ను పాటిస్తూ, ఏకాగ్రతతో అంతరాత్మ పరిశీలన చేస్తూ సాధన చేసేవారికి శాశ్వితత్వాన్ని ప్రసాదిస్తుంది ఈ యోగము.

ఈ యోగ సాధన చేసేవారికి ఇప్పుడున్న **వరాల మధ్యభాగంలో ట్యూబ్ లాగా తయారవుతుంది. ఈ ట్యూబ్ చిట్లిపోయేది** కాదు. ఈ ట్యూబ్ తయారయిన తరువాత, ట్యూబ్ చిట్లి పోదు కాబట్టి ప్రాణవాయువు బయటికి వెళ్ళకుండా శరీరం లోనే తిరుగుతూ ఉంటుంది. అప్పుడు ఈ శరీరం ఏవిధమయిన మార్పు చెందకుండా శాశ్వతంగా అంటే ఎటరనల్ గా ఉంటుంది. ఇప్పుడు మానవులకు ఉన్న నరాలు చిట్లిపోయేవి. అవి చిట్లి పోవడం చేతనే చావు సంభవిస్తుంది.

మాస్టర్ సి.వి.వి. 1-7-1917 న యోగం అంటే ఏమిటి? అనేదానికి వివరణ ఇచ్చారు. "యోగం అంటే ఒక విధమయిన ఇన్నర్ డెవలప్‌మెంట్ (ఒకరకమైన అంతరాత్మ అభివృద్ధి) అదే మెడిటేషన్ అంటే ధ్యానం. ధ్యానంతో చురుకుదనమైన అభివృద్ధి కలుగుతుంది.

ప్రాచీన యోగాల ద్వారా సంపాదించలేని అపూర్వ శక్తులు, సిద్ధులు ఈ యోగం





చేయుట చేత మీకు కలుగుతవి. ఇంకా మీరు కలలో కూడా ఊహించని వన్నీ కలుగుతాయి. అవి ఏమిటంటే ఈ రక్తమాంసాదులతో కూడిన ఈ శరీరము స్పృహకోల్పోకుండా అన్నీ తెలిపి, శరీరం నాశనం కాకుండా చేస్తుంది. అంటే ఎటర్నిటీ ఇస్తుంది. ఈ యోగంలో మాస్టరుగారి 6 వాగ్దానాలు పనిచేస్తున్నాయి. అవి

1. మీకు నేను సమృద్ధిగా ప్రాణాన్ని ఇస్తున్నాను. దరిద్రం నుంచి బాధనుంచి విముక్తులను చేస్తాను.

2. మిమ్మల్ని అన్ని రకాలయిన మాంద్యములనుండి విముక్తులను చేసి సదా చైతన్య వంతులుగా చేస్తాను.

3. మీయొక్క శరీరములను క్షీణించకుండా చిరకాలము ఉండేలా చేస్తాను.

4. మీయొక్క ప్రస్తుత శరీరములకు ఆకృతి లోపము లేకుండా ఏ మార్పులు లేకుండా అమరత్వాన్ని ప్రసాదిస్తాను.

5. మీకు మృత సంజీవినీ శక్తిని ఇస్తాను. చని పోయిన వారిని సశరీరముగ పిలిపించడము, చని పోయేవారిని చనిపోకుండా ఆపే శక్తిని ఇస్తాను.

6. భూత, వర్తమాన, భవిష్యత్కాలాలలో జరిగే అన్ని విషయాలు గుర్తెరగడము అంటే మాయను పారద్రోలడము(మాయ అంటే అభివృద్ధిని ఆటంకపరిచే శక్తి)

డై. పుట417 తేది 30-11-1920 - పై వాగ్దానాలు నెరవేరడానికి మీడియములు చేయవలసినదల్లా, ఈ యోగాన్ని ఉపదేశము పొందిన లగాయతు సిద్ధి పొందేవరకు బాగా సాధన చేస్తూ ఉండటమే. **ఉపదేశము పొందిన సాధకులలో ఏ ఒక్కరైనా సిద్ధిని పొందితే చాలు తక్కిన వారికి గూడా పూర్తి ఫలితము లభిస్తుంది.** అందరూ బాగుండాలి.

**సేకరణ**
**ఆవుల విజయరెడ్డి**
**సెల్ : 9676950261**
**యోగా సెంటర్ మాచర్ల**

**ఈ వ్యాసములో వ్యాసకర్త వెలి బుచ్చినకొన్ని అభిప్రాయములతో మేము యేకీభవించ లేక పోవుచున్నాము, అట్టి వాటిని చిన్న అక్షరములుగా, బోల్డ్ గా ముద్రించుట జరిగినది.**

# మనయోగము- పారిభాషక పద వివరణ

## స్పేస్ - టైమ్ - పిక్చర్

గతసంచిక తరువాయి . . .

స్పేస్ గురించి సాధారణ వివరణ పైన చెప్పుకున్న విధముగ నుండగా మన మాస్టరుగారి యోగ విధానములో ఏమి చెప్పబడినదో చూద్దాం.

స్పేస్ అనేది రెండు రకములు. 1. యూనివర్సల్ స్పేస్ 2. ఇండివిద్యువల్ స్పేస్

1.యూనివర్సల్ స్పేస్ : ఇది సంపూర్ణయుగ నిండి ఉన్నటువంటిది. ఇది లోప రహితమైనది. అఖండమైనది. పరిపక్వమైనది. కొలతలు లేనిది. అక్షతమైనది. మొదలు చివర గుర్తించరానిది. హద్దులు లేనిది. అనగా పరిమితమైన హద్దులు లేనిది. దీనికి బాహ్యాము అనునది లేనిది. ఇది అన్ని ప్లేన్స్‌లో సమానముగ వ్యాపించి ఉండునది. ఏఒక్క లెవెల్ కు పరిమితమైనది కాదు. ఇది అన్ని లెవెల్స్ లోని అన్ని స్థితులలోను చొచ్చుకొని పోయి ఉండగలది. ఇది అనంతమైన అనేక స్వభావముల ప్రసరణలతో సంపూర్ణముగ నింపబడి వాటి మూలములు తెలియనంతగ చొచ్చుకొని పోగలందులకు అవకాశమును ఇవ్వగలిగినటువంటిది.

2. ఇండివిద్యువల్ స్పేస్ : దీనికి బాహ్యాము, అంతరము అను రెండు స్థితులు కలది. ఈ స్థితి ఏర్పడవలయునన్న యూనివర్సల్ స్పేస్ లో వ్యాపించిన ఇండివిద్యువల్ ఆవరణ కుంచించుకొనుటవలన తనలోనే రెండు స్థితులు ఏర్పడినవి. అవి సాంద్రత గల శూన్యము, పలుచని శూన్యము. అనగా ఒక అస్థిత్వములోపల శూన్య ఆకాశము, వెలుపల మహాకాశము. ఈ లోపలి శూన్యమును మాస్టరుగారు 'స్కై' (sky) అనిరి. అందువలన ప్రతి ఇండివిద్యువల్ స్వభావమునకు అంతరాకాశము లేక అంత:కరణ లేక స్కై ఏర్పడినది. ఈ అంత:కరణ ప్రతిసారి కుంచించుకొనుట మరల అంతరాకాశము ఏర్పడుట ఇట్లు ప్రతి ఇండివిద్యువల్ లో అనేక బోర్డర్స్, అనేక స్కైలు ఏర్పడి ప్రతి అంతరములో ఎంతోకొంత తను బయటికి నెట్టివేయవలసిన ద్రవ్యరాశి మిగిలి ఉన్నది.

ఈ విశ్వములో తనదైన ప్రత్యేక స్వభావ స్థితిని కోల్పోయి అనేక స్వభావ స్థితులతో మిళితమైన ఒక మాంగీ ఏర్పడుట వలన దానిని పైన చెప్పిన విదముగ ఒక ప్రత్యేక ఎబ్సల్యూట్





స్పేస్ టైమ్ యూనిట్ గా మార్చవలెనన్న అంతరాకాశ శుద్ధి చేయవలయును. దీనియొక్క ధాతు స్థితిని తీసుకొని తొలచుచూ మాలిన్యమును తొలగించుచూ పోయిన ఇంక తొలచ వీలు లేని స్థితి వరకు శుద్ధ పరచి ఒక ఎబ్సల్యూట్ స్పేస్ గా మార్చవలయును.

ఎబ్సల్యూట్ స్పేస్ ఒక బ్లాటింగ్ పేపర్ లాంటిది. దానిమీద ఎలాంటి ఇంక్‌ను అద్దిన అది దానిపై వ్యాపించి క్రమముగ పలుచనగును. అదే విధముగ ఒక స్వభావము ఎబ్సల్యూట్ స్పేస్ లో స్థిరముగ ఉండును. అలాంటి ఎన్నో స్వభావములు ఎబ్సల్యూట్ స్పేస్ లో తమ స్వభావములను స్థిరముగ ఉంచుకొనినది. బ్లాటింగ్ పేపర్ మీద అనేక ఇంక్ లు వాటి వాటి వ్యాపకములతో ఆ పేపరు మొత్తము కలగా పులగము అయినట్లుగ ఎబ్సల్యూట్ స్పేస్ లో అన్ని స్వభావములు కలగా పులగమై అనేక సామూహిక గుంపులు అయినవి. వీటిని అనగా ఈ గుంపులను ప్రక్షాళన చేస్తూ వేటికవిగా ప్రతి స్వభావమును విడదీసి వాటికి సత్య స్థితిని కలుగచేయుట మన యోగ లక్ష్యము. అంతియే కానీ ఘటాకాశము ఘటము పోగానే ఆకాశములో కలిసిపోయినట్లుగ ప్రతి ఆత్మ దాని అవధి పోగానే అంతరాత్మలో లీనమగుననుట సంభవము కాదు. మనము చూచు ఆకాశము ఎబ్సల్యూట్ స్పేస్ కాదు. అది మనకు అవగాహనకు రాదు.

ఇండివిద్యువల్ అనే పరబ్రహ్మ ఊహ ఏర్పడుటకు అవసరమైన ఎబ్సల్యూట్ ప్లేస్ ఒక కంటైనర్‌గా, ఒక ఉపాధిగా ఎబ్సల్యూట్ స్పేస్ లో ఏర్పడిన స్థితి. మాస్టరుగారి సిద్ధాంతము ప్రకారము స్పేస్ అనేది ఊహతో పిట్యూటరీ ద్వారా ఆ ఊహ ప్రకారము ఒక ప్లేస్ మరియు పిక్చరు కలిసి ఏర్పడతవి. బిగ్ బాంగ్ కు సంబంధము లేదు. బిగ్ బాంగ్ కు పూర్వమే అనేక స్మాల్ బాంగ్‌లు పైన చెప్పిన ప్లేస్ లుగ ఏర్పడి వాటి సంకలన స్థితి అన్‌మానిఫెస్టెడ్ స్పేస్ గా ఏర్పడి ఒక బిగ్ బాంగ్ గా బరస్ట్ అగును. ప్రతి స్మాల్ బాంగ్ వాయిస్ ఆఫ్ ది సైలెన్స్ ద్వారా ఏర్పడును. ఊహ మూలముగ స్పేస్-పిక్చర్ ఏర్పడునని, ఆ విధముగ ఏర్పడిన స్పేస్-పిక్చర్ ఆ ఆవరణలోని ముతక ద్రవ్యరాశిని కలిగి ఉండును. ఒక లెవెల్ లోని ముతక ద్రవ్యరాశిని తొలగించ వలయునన్న ఆ లెవెల్ లో ఏర్పడ్డ స్పేస్-పిక్చర్ ను తీసివేయవలసి ఉంటుంది. అందులకు మాస్టరుగారు అనేక నామములను ఇచ్చిరి. అన్ని అగ్ని ఆవరణలలో స్పేస్-పిక్చరులు కలవు. అగ్ని స్పేస్ పిక్చర్ కండెన్స్ కాని స్థితి లో కూడా ఉండును. ఇవి కండెన్స్ అయినప్పుడు మాత్రమే మూడు కొలమానములు గల స్థితి ఏర్పడును. మూడవ కొలమానముతోనే కాలము ఏర్పడును. కాలము ఏర్పడినప్పుడే సారూప్య సిద్ధాంతము ఆ

అస్థిత్వమునకు మొదలు అగును.

సామాన్యముగ స్పేస్ అనేది ( కంటైనర్ - పాత్ర) ఎబ్సల్యూట్ స్పేస్ నుండి ఆ పాత్ర వేరు చేసిన ఆవరణ. కానీ భగవంతుని గురించి చెప్పేటప్పుడు container and the content are one and the same అని చెబుతారు. అనగా పాత్ర పాత్రలోని పదార్ధము వేరుకాదు రెండూ ఒక్కటే. అనగా శాశ్వత మైన దానికి వేరే ఇంకొక ఆధారముతో అది ధరింపబడదు. అలాంటి అవసరము దానికి లేదు. తనకు తానే ఒక అస్థిత్వముగ ఉండగలదు. మెర్క్యురీ దానకదే ఒక గుండ్రని రూపమును ధరించగలదు. నీటి లోని " ఐస్ బర్గ్ " ( మంచు గడ్డ) నీరు ఒకే పదార్ధము అయిన నీరే అయినను, మంచు గడ్డ ఎలాంటి వేరే పదార్ధ సహకిరము లేకుండా అదే నీటిని ఘనీభంఇంప జేసుకొని తనకు తనదైన ఆకారమును కలిగి ఉన్నది. నీటికి తనదైన ఆకారము లేదు. ఏ పాత్రలో ఉంటే ఆ పాత్ర ఆకారమును పొందును. కానీ మంచు గడ్డ మాత్రము తన దైన ఆకారమును కలిగి ఉంటుంది. అదేవిధముగ ఎలాంటి పాత్ర ఆధారము లేకుండా అది మనగలదు. అది ఉండుటకు చలించుటకు తనకంటే అధికముగ గానీ, వేరుగ గానీ స్థలము అవసరములేదు. ఇట్టి అనేక స్థలములతో కూడిన ఎబ్సల్యూట్ స్పేస్ నే బ్రహ్మలోకము అంటాము. దీనినే మహాశూన్యము అంటారు. దీనికి మాస్టరుగారు వాడిన పదము ఎబ్సల్యూట్ ఎంప్టీ. ఇది రూప స్థితిలో పాల్గోన్నప్పుడు దీనిని "ఇన్వాల్వ్డ్ ఎంప్టీ అని, అది పరిపూర్ణత పొంది "స్పెసిఫిక్ ప్యూర్" అయినప్పుడు "ఇవాల్వ్డ్ ఎంప్టీ" అని అన్నారు.

మనకుగల అన్ని రెగ్యులేషన్స్‌ను స్టడీ చేస్తే స్పేస్ అనేది మహాపరనిర్వాణా వరకు అన్ని లెవెల్స్‌లో ప్రతి జీవికి తనదైన ఒక కంటైనర్ కలదు. అది ఆ లెవెల్ లోని ద్రవ్యరాశితో ఆ లెవెల్ లో ఆ కంటైనర్ లో నింపబడి ఉంటుంది. ఆ ద్రవ్యరాశిని తొలగించి ఆ పాత్రను శుద్ధి చేయుట మన యోగ లక్ష్యము. ఈ పని జరుగుటకు ప్రతి రెగ్యులేషన్ లో చాలా నామములు ఇవ్వబడినవి. చాలా నామములలో స్పేస్ దానితో దానిలో ఏర్పడిన పిక్చరు లను తొలగించుచూ దానిని శుద్ధిచేయుట మనయోగ పద్ధతి.

స్పేస్-పిక్చర్ లను ఏవిధముగ లేకుండా చేయాలో రెగ్యులేషన్స్‌లోని నామములనుండి సేకరించిన వాక్య భాగములను గమనించిన అర్ధమగును.

1. space working of picture





స్పేస్ తన క్రియా విధానముతో పిక్చరును లేకుండా చేయాలి. అనగా స్పేస్ పిక్చర్ రెండూ కలిసి ఉద్భవించి నప్పటికీ వీటిని విగదీయుట పిక్చర్ ను తీసి వేయుట కుదురుతుంది అని మనయోగము చెబుతున్నది.

2. Secret arch workings of space pictures

ఆర్చ్ యొక్క రహస్య క్రియా విధానముతో స్పేస్-పిక్చర్ లను లేకుండా చేయాలి అని మన యోగ నామములలో ఉన్నది. స్పేస్, పిక్చర్ లను రెంటినీ మన యోగ ప్రక్రియ ద్వారా తొలగించ వచ్చును అని అర్ధమగుచున్నది.

3.upto the paranirvana point space fill up physical type figure working of

పరనిర్వాణ వరకు స్థూల రూపముల మాదిరి స్పేస్-పిక్చర్ లు గా గల వాటి క్రియా విధానములను లేకుండా చేయాలి.

4.Right angle principles running space pictures of

రైట్ యాంగిల్ ప్రస్తుతము నడుస్తున్న నిర్మాణ సూత్రముల వలన ఏర్పడిన స్పేస్-పిక్చర్ ల క్రియా విధానములను లేకుండా చేయాలి

స్వభావము యొక్క అనుభావముల వలన ఏర్పడిన అనేక స్పేస్ పిక్చర్ లను విశ్వావరణ ద్వారా మనలో ఏర్పడిన చిత్త వృత్తులను తొలగించిన ఇక మనలో మిగిలేది ఎటర్నల్ స్పేస్ లేక ఎబ్సల్యూట్ స్పేస్ లో మన స్వభావము. ఈ విధముగ ఒక ఇండివిడ్యువల్ యొక్క స్వభావము మరి ఏ ఇతర స్వభావ మిళిత చిత్త వృత్తులను గానీ మరి ఏ ఇతర అస్థిత్వములతో కూడినటువంటి సారూప్య కాల విధానముగానీ ఉండనటువంటి స్వంత స్వరూపమును కలిగి ఉండునట్లుగ మన యోగము ప్రతి సాధకునికి ప్రత్యేక అస్థిత్వమును కలుగ చేయును.

ఇప్పటి వరకు మనము గమనించిన స్పేస్ టైమ్ పిక్చర్ అనే దానిని గురించి కొంత అవగాహన పొందాము. మనము తెలుసుకున్న విషయములను గమనించిన మనయోగము ఎంత సూక్ష్మముగ పరిశీలించి నూతన మానవ నిర్మాణము చేపట్టినదో తెలియుచున్నది. ఇలాంటి మహత్తర యోగమును గురించి వపులముగ తెలుసుకొని శ్రద్ధతో మాస్టరుగారు మనకు అందించిన నూతన నిర్మాణ సూత్రములను విశ్వాశముతో అనుష్ఠానము చేసి వారు మనకు వాగ్దానము చేసిన అక్ష్యమును ప్రాపిదముగాక.

## పరి ప్రశ్న

### ఇండిపెండెన్స్ అంటే ఏమిటి?

మీపాదములపై మీరు నిలబడండి
స్వతంత్రులై నడవండి

శారీరక స్వాతంత్ర్యం, మానసిక స్వాతంత్ర్యం, ఆధ్యాత్మిక స్వాతంత్ర్యం, స్వతంత్రం, ఇవి మనం సాధించవలసిన స్వాతంత్ర్య గమ్యాలు.

స్వాతంత్ర్యం అనగా ఇతరులపై ఆధారపడకుండా మనుగడను కొనసాగించగల స్థితిని కలిగివుండటము. ఈ ప్రపంచములో ఒక జీవితమును నెరపుచున్న దేనికయినను ఇటువంటి స్వాతంత్ర్యము ఉన్నదా? స్వాతంత్ర్యమును మాస్టరుగారు మనకు ఇస్తానన్నారు మరి అది ఎటువంటిది. మనకు స్వాతంత్ర్యము ఎక్కడ లేదో తెలుసుకుంటూ పోయిన మనము పొందే స్వాతంత్ర్యము ఎటువంటిది? అది ఎట్లా వస్తుంది అనే విషయము మనకు అవగాహన అవుతుంది.

శారీరక స్వాతంత్ర్యము: ఇది మనము పుట్టినప్పటినుండి గిట్టువరకు ఎవరిమీద ఆధారపడకుండా ఉండుగలుగుట. మనకు పుట్టుటలోనే స్వతంత్రము లేదు. తనకు తాను గా ఈ లోకమున ఆవిర్భవింపలేడు. మనము ఏ గుడికి వెళ్ళినా స్వయంభూ అంటారు. అంటే తనకు తానుగ ఒక ఆకారముతో కూడిన రాయి అయినాడా? ఆధ్యాత్మిక ఉన్నతి పొందేది ఈ లోకములో రాయిగ పడిఉండుటకా?అనే అనుమానం కలుగుతుంది.

మనము చలనముగల ఒక జీవిగ ఉండవలయున్న ఒక తండ్రి, ఒక తల్లిని ఆశ్రయించి ఒక రూపమును పొందవలసి ఉన్నది. మనకు మనముగా ఒక రూపమును పొందలేము. అనగా పుట్టుటలో స్వాతంత్ర్యము లేదు. ఇక జీవన ప్రమాణకాలములో అందరకు తెలిసినట్లుగ ప్రతి అవస్థలో (బాల్యమునుండి వార్ధక్యము వరకు) పరాధీనత కనబడుచునే ఉన్నది. ఇప్పటివరకు ఈ భూమి మీద వ్యాపించి ఉన్న జ్ఞానమును ఇతరుల సహకారముతోనే మనము పొందవలసి ఉన్నది. ప్రతి జీవి విశ్వపరిణామ





క్రమములో విశ్వము ద్వారా కొంత జ్ఞానమును పొంది, దానిద్వారా పరిణతి చెంది, మరల అదే విశ్వమునకు మరింత పరిణతి గల జ్ఞానమును అందించి నిష్క్రమించును. ఆవిధముగ జ్ఞానము విశ్వములో అభివృద్ధి చెందుచున్నది. అభివృద్ధి చెందిన జ్ఞాన ఆవరణలో ( ఆదిమానవుడుమాదిరిగా కాకుండా) ఇప్పటికి ఉన్న జ్ఞాన స్థాయిని గ్రహించగల స్థాయి గల జీవిగ పుట్టుచున్నాడు. అనగా విశ్వము ఆధారముగ జీవి, జీవి ఆధారముగ విశ్వము ఒకరిపైఒకరు ఆధారపడి జ్ఞానమును పొందుట జరుగుచున్నది. ఈ విధముగ పొందు జ్ఞానమే తనను (జీవా కవర్‌ను ఆధారము చేసుకొని ఉన్న అంశను) స్వతంత్రుని చేయునా అనిన ఈ విధానము పర తంత్ర విధానమే. స్వతంత్రత ఎప్పటికినీ రాదు అని తెలియుచున్నది. మనకు తెలిసినంతవరకు (మరపు ప్రక్కన పెడితే) ఒకసారి పొందిన జ్ఞానమును మరల తెలుసుకొనవలసిన అవసరము లేదు. అది ఎప్పుడు మనకు అవసరమైన అప్పుడు దానిని వాడుకొన వచ్చును. ఈ జ్ఞానమును పొందు జీవి శరీరమును చాలించిన తరువాత, తన జీవిత కాలములో పొందిన జ్ఞానమును ఎందువలన తనలో ఉంచుకొనలేక పోవుచున్నది? ఏవిధముగ ప్రస్థుత జ్ఞానమును సునాయాసముగ గ్రహించగల స్థాయి మరు జన్మలో దానికి వచ్చినది. అట్లు వచ్చుట మనకు తెలియుచునే ఉన్నది. లేనిచో ప్రతి జన్మలో ఆదిమానవుని స్థాయిలేనే జన్మించవలయును గదా? అట్లు గాక గ్రహించు స్థాయి పెరుగుచునే ఉన్నది.

మనము ప్రతి జన్మలో జ్ఞాన సముపార్జన పుట్టినప్పటి నుండి మెదలు పెట్టెదము. గిట్టువరకు జ్ఞానమును పెంపొందించుకొనుచునే ఉందుము. మరల మరుజన్మలో మరల మొదలు పెట్టెదము. మనము ఈ జన్మములో గ్రహించిన జ్ఞానమును పొందునది జీవాత్మ. జీవాత్మ జ్ఞానము ఆ జీవిత కాలమునకే పరిమితము. జీవాత్మ జ్ఞానము వలన అంతరాత్మ తన చైతన్యతత్వమును పెంపొందించుకొనును. అంతరాత్మ ఆ జన్మలోని చైతన్య స్థాయిని బట్టి జ్ఞానమును పెంపొందించుకొను గ్రాహ్య వేగము పెరుగును. అందువలననే జీవాత్మల జ్ఞాన స్థాయి లలో తారతమ్యములు.

అందరకు అంతరాత్మ ఒకటే అయిన, జీవాత్మ సంపాదన అంతరాత్మ సొంతము అయిన ఈ లోకములో పుట్టు అన్ని జీవాత్మలు ఒకే స్థాయిలో విశ్వములోని జ్ఞానమును

గ్రహించు స్థితిలో ఉండవలయును. కానీ అట్లు కనిపించుట లేదు. అందువలన అంతరాత్మ పరమాత్మల స్థాయిలను బట్టి జీవాత్మ గ్రాహ్య స్థాయి నిర్ధారణ యగును. అందువలన అందరకు అంతరాత్మ పరమాత్మ కాదు. ఈ చావు పుట్టుకల ద్వారా అంతరాత్మ, పరమాత్మల జ్ఞానము (motion of truth) అనగా సత్యపదార్థ చైతన్య స్థాయి మెరెగు పడుచున్నది.

ఒక జీవి యొక్క పరమాత్మ స్థాయి కూడా స్వతంత్రముగా తన సత్య పదార్ధ చైతన్య స్థాయిని తన అవసరమైన స్థాయికి తనంత తాను చేర్చలేదు. అది జీవాధారమై ఉన్నది. ఆ జీవాత్మ పరమాత్మ అధీనమై, ఆధారమై ఉన్నది. జీవాత్మ అంతరముగ పరమాత్మ ఉండి జీవాత్మ ఉన్నతికి, తద్వారా తన ఉన్నతికి తానే కారణమై ఉన్నది. అనగా దేశ కాల బద్ధమైన బాహ్య ప్రకృతి జీవాత్మ, అంతరాత్మ, పరమాత్మల ఉన్నతికి ఒక ఉపకరణము అని తెలియుచున్నది. ఈ బాహ్య ప్రకృతి మిధ్య కాదు.

కానీ ఈ ఆత్మ విషయిక మూలము అయిన ప్రతి ఇండివిడ్యువల్ పరబ్రహ్మముతో అనుసంధానమై దైవీయముగ ( రూప రహితముగ) అసంపూర్ణ సృష్టి క్రమములో ఉన్నది.

"దివ్యే బ్రహ్మపురే హ్యేషా వ్యోమ్న్యాత్మా ప్రతిష్ఠత:"

అది హృదయాంతరాళంలో తేజోవంతమై బ్రహ్మపురిలో ప్రతిష్ఠింపబడి ఉన్నది. అది పరమాత్మగా, జీవాత్మగా మనోభావాల రూపంలో ప్రాణశక్తి ద్వారా ప్రకటితమవుతుంది. హృదయాన్ని అధిష్ఠించి జీవాత్మను చైతన్యవంతం చేస్తూ తను చైతన్యవంత మవుతూ ఉంటుంది. అది జీవాత్మ ద్వారా తనలోని మలినములను తొలగించుకొనుచు, తన చైతన్య ఆవరణను(ఫ్రిక్షన్ లెస్) రాపిడి ఘర్షణ లేని ఆవరణగా చేసుకొనుచు తన చైతన్యమును పెంపొందించుకొనును.

మిగతా . . . . . రాబోవు సంచికలో





# గ్రంధ పరిచయము

**మాస్టరుగారి డైరీలు :** మాస్టరుగారు ఆయన దినచర్యను కాన్ఫిడెన్షియల్ గా గుర్తు కొరకు వాల్యూమ్ లు గా వాసుకొనిరి. ఇవి పోతరాజు నరసింహం గారి నుండి పి.యస్.ఆర్. శర్మ గారి వద్దకు వచ్చినవి. వాటిని చాలా రోజుల వరకు దాచిపెట్టిన తరువాత ఈ యోగ సాధకులు చాల మంది తెలుగు వారు అగుట వలన వాటిని ఆంధ్రీకరించవలసిన ఆవశ్యకతను గుర్తించిరి. కటకం సాంబశివరావు గారు ఆ పనికి పూనుకొనిరి. మాస్టరు గారా దయవలన ఆ కార్యక్రమము దిగ్విజయముగ సాగి అవి ముద్రణకు వచ్చినవి. వీటి యందు సాధకులు చూపు ఆసక్తి వలన రెండవ ముద్రణ కూడా వేయ వలసి వచ్చినది.

మాస్టరుగారు వారి డైరీలను వాల్యూమ్‌లుగ వ్రాసుకొనిరి. ముద్రణ నాటికి అందుబాటులో ఉన్నవాటిని 6 భాగములుగ ముద్రించుట జరిగినది. మొదటి భాగమును గురించిన పరిచయమును చేయుచున్నాము.

మాస్టరుగారి డైరీలు - ప్రథమ భాగము : ఈ గ్రంధము నందు ఐదు భాగములు కలవు. మొదటి భాగము 1-35 వరకు ముందు మాట, అభిప్రాయము, కొందరి అభిప్రాయములు

రెండవ భాగము లో వాల్యూమ్ 1a-35వ పేజీ నుండి 89వ పేజీ వరకు

మూడవ భాగము లో వాల్యూమ్ 1b-91వ పేజీ నుండి 138వ పేజీ వరకు

నాలుగవ భాగము లో వాల్యూమ్ 2- 139వ పేజీ నుండి 196వ పేజీ వరకు

ఐదవ భాగము లో వాల్యూమ్ 3-198వ పేజీ నుండి 262వ పేజీ వరకు

ఈ ఒరిజినల్ డైరీల అట్ట మీద "డైరీ ఫర్ మాస్టర్" అని, "కాన్ఫిడెన్షియల్ మెమొ" "కాన్ఫిడెన్షియల్ డైరీ" అని ఉన్నది. వాల్యూమ్ 1b అట్ట మీద మాత్రం "కాపీడ్ ఫ్రమ్ సి.ఆర్స్ నోట్స్" అని ఉన్నది. వాటి వరుస నెంబరును మాస్టరుగారే అట్టమీద వ్రాసినారు గాన ఈ డైరీలు వ్రాయటం యోగము మొదలయి నప్పటి నుండి కాక మధ్యలో రెండు సంవత్సరముల పైబడిన తరువాత నే వీటిని మొదలు పెట్టిరి అని అర్ధమగుచున్నది.

1వ వ వల్యూమ్ ది॥26-7-1912 శుక్రవారం సా॥ గం॥4-30 ని॥ లకు కార్యక్రమముతో మొదలవుతుంది. ఇందులో మాస్టరు గారి శిష్యులకు నెంబర్లు ఇచ్చి వారి వారి ఇనీషియల్స్ తో వ్రాసుకోనిరి. ఇందులో ప్రతి చోట ప్రాక్టీస్ చేయు కాలము, రెస్ట్ కాలము వ్రాయుచుండిరి. ప్రాసెస్ జరిగినది, జరుగలేదు అనివ్రాసిరి. ఇది నూతన విధానము. ప్రతి పదమును జాగ్రత్తగా పరిశీలించిన మీదటనే ఒక అవగాహనకు రావలవయును. కోర్సుల వివరము, సూచనలు,

క్రమశిక్షణ తో ఏలాగున మెలగాలి, సమయపాలన ఎలా పాటించాలి, దాని విలువలు, క్రమశిక్షణ పాటించని వారిని ఎలా మందలించినది, వారికి మాస్టరుగారు వేసే శిక్షలు, మొదలగు వివరములు ఈ డైరీలను చదివిన వారికి అవగాహనకు రాగలవు. సాధకులను వారి ఉన్నతిని బట్టి గ్రూపులుగా విభజించి వారికి తగ్గ కోర్సులను ఇచ్చే విధానముల వివరము తెలుసుకొన వచ్చు. ఇవి అన్నియు ప్రస్తుతము యోగ కేంద్రములను నడుపు వారికి మార్గ దర్శకములు గా ఉండును.

ప్రతి సాధకుడు తప్పనిసరిగా చదవవలసిన పేజీలు **47,48,49.** వీటిలో సాధకులకు స్పెషల్ వార్నింగ్ లు ఇవ్వబడినవి. ధృడ నిశ్చయముతో సాధన చేస్తే ఒక స్థాయి నుండి ఇంకొక స్థాయికి డెవలప్ అవుదురని **56** పేజీలో వ్రాసి ఉన్నది. సాధకులు ఆహారము తీసుకొనక సాధన చేయరాదనే నియమము ఉన్నదని ఈ డైరీలో వ్రాసి ఉన్నది.

వాల్యూమ్**2, 143**వ పేజీ లో నేనుఇవ్వబోవు ఎడ్జస్ట్‌మెంట్స్ ఒక సంవత్సము పాటు వేగంగా పని చేయును, సంపూర్ణ విశ్వాశముతో చేస్తేనే అవి పని చేయునని ఆ దశలో పేరుకు పోయిన కర్మల ప్రభావము బయటికి వస్తుంది అందువలన రోజువారీ ప్రాక్టీస్ కూడా చెయ్యలేక పోవచ్చు అని చెప్పినారు.

వాల్యూమ్ **3** : ఎక్లిప్స్ కొర్సు, బ్రీదింగ్ ప్రిన్సిపుల్స్ ద్వారా రోగ నివారణ విధానమును గురించి వివరణ ఉన్నది.

ఈ డైరీల అనువాదము: శ్రీ కటకం సాంబశివరావు. ప్రచురణ : భక్త రహిత తారక రాజయోగ సమాచార కేంద్రము. పుస్తక ప్రాప్తి స్థానము: జె.నారాయణ మూర్తి, **9849522671,** పిడుగురాళ్ళ యోగా స్కూల్ , పిడుగురాళ్ళ, గుంటూరు జిల్లా. వెల: రూ.**100/- రెండవ ముద్రణ-నవంబర్ 2009. 262** పేజీలు.

కనుక స్థూలముగ మాస్టరుగారి డైరీల గురించి పరిచయము చేయడమైనది. కనుక ఆసక్తి కలవారు డైరీలను పొంది వాటిని చదివి మీ యోగా ఉన్నతిని పొందవచ్చును.

అక్కిరాజు అచ్యుత రామ శర్మ
గ్రంధపరిచయకర్త





## సభ్యులకు విజ్ఞప్తి

| | |
|---|---|
| **2013**వ సం॥నకు సభ్యత్వ రుసుము | - రూ.**150/-** |
| జీవిత సభ్యత్వ రుసుము | - రూ.**1500/-** |

**1**సం॥ లేక **2** సం॥ లకు సభ్యత్వమును పొందగోరువారు పోస్టల్ యం.ఓ. ద్వారా పంపుచూ వారి చిరునామా తప్పనిసరిగ వ్రాయవలసినది. ఆన్‌లైన్ లో జమ చేయువారు
SBH A/C No:62203042790, J.Narayana Murthy
IFSC code No: SBHY0020815
లో జమచేసి మాకు వారి అడ్రసుతెలియ చేయవలసినది.

అడ్రస్ :
**J. Narayana Murthy**, Cell: 98495 22671,
12-118, Janapadu Road, Piduguralla - 522 413,
Guntur Dist., A.P.

ఎడిటర్
జె.నారాయణమూర్తి

మీకు నిరంతరాయముగ పత్రిక పంపబడుచున్నది. సభ్యత్వ రుసుము పంపనివారికి కూడా ఇప్పటివరకు పత్రిక పంపబడుచున్నది. సభ్యులు కాదలచినవారు దయచేసి సభ్యత్వ రుసుమును పంపి పత్రిక మనుగడకు సహకరించవలసినది.

సభ్యులు లందరు వారి పేరు, అడ్రస్ మార్పు, వారి సెల్ నెంబర్లను **9849522671** కు SMS చేయవలసినది. పత్రిక పోస్ట్ చేసిన వెంటనే తెలియపరచుటకు వీలు కలుగును. గమనించవలసినది. ఇ-మైల్ అడ్రసు ఉన్నవారు వారి మైల్ అడ్రసును తెలిపిన వారికి మైల్ ద్వారా కూడా మన పత్రిక ను పంపగలము.